

## రంజాన్ వేళలు

ఇఫ్తార్
సా॥ 06 : 33

సహర్
ఉ॥ 05 : 07

## శ్రీ మహావిష్ణువు అలంకారంలో దర్శనమిచ్చిన యాదగిరీశుడు

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



9లో...


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 20, మార్చి 2024 | 16 పేజీలు



## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై నిఘా



- కొనసాగుతున్న తనిఖీలు
- కవాతు నిర్వహిస్తున్న పోలీసులు
- ఇంటి నుంచి ఓటు వేసే ఓటర్ల వయస్సు 85కు పెంపు
- ఈ నెల 22 నుంచి ధరఖాస్తుల స్వీకరణ

**ప్రభాతవార్త, సూర్యాపేట :** లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో ఎన్నికల అధికార యంత్రాంగం కోడ్ ఆఫ్ కండక్ట్‌పై దృష్టి సారించింది. ఎక్కడిక్కడ చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి తనిఖీలు ముమ్మరం చేశారు.ఈ క్రమంలోనే ముందస్తుగా ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై నిఘా పెంచారు. సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి పోలింగ్ సజావుగా జరిగేందుకు ఇప్పటి నుంచే చర్యలు చేపట్టారు. సూర్యాపేట, నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అధికారులు గుర్తించారు. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్‌లు, అధికారులతో సమావేశాలు నిర్వహిస్తూ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

2లో..





## నకిలీ మహిళా ఎస్ఐ అరెస్టు

- పెళ్లి సంబంధంతో అడ్డంగా దొరికిన వైనం
- పోలీసుల అదుపులో మాళవిక



**నార్కట్‌పల్లి, మార్చి 19 ప్రభాతవార్త :** పెళ్ళి సంబంధం కోసం అబ్బాయి తరపు వాళ్ళు చేసిన విచారణతో బయటపడ్డ నకిలీ మహిళా ఎస్సై ఉదంతం.2018లో ఆర్పీఎఫ్ ఎస్సై పరీక్ష వ్రాసిన నార్కట్‌పల్లి గ్రామానికి చెందిన మాళవిక అన్ని పరీక్షలలో అర్హత సాధించినప్పటికీ మెడికల్ చెకప్‌లో దృష్టి లోపం కారణంగా ఉద్యోగం సంపాదించలేకపోయింది కానీ అప్పటికే తాను ఎస్సైగా ఉద్యోగం సాధించబోతున్నట్లు తల్లిదండ్రులు, బంధువులందరికీ చెప్పుకుంది.ఉద్యోగం సాధించలేకపోయానని తెలిస్తే ఎక్కడ తన పరువు పోవడంతో పాటు తల్లిదండ్రులు బాధపడతారోనని నకిలీ అవతారమెత్తింది.

2వ పేజీలో...

## ధాన్యం రైతులను దోచుకుంటున్న మిల్లర్లు..

### అధికారుల ఆదేశాలు బేఖాతారు

- ధాన్యం ధరను రెండు వేలకు దించేసిన సిండికేట్
- అన్ని మిల్లుల్లో కొనుగోలు చేయాలంటే.. ఉన్నవి కూడా మూసివేసిన వైనం
- ఇతర జిల్లాల ధాన్యం కట్టడిలో విఫలం అయిన యంత్రాంగం

**మిర్యాలగూడ, ప్రభాతవార్త :** ఎన్నో కష్ట నష్టాలకోర్చి రైతు తాను పండించిన పంట అమ్ముకునేందుకు అష్టకష్టాలు పడుతూ హరిగోస తీస్తున్నాడు. చేతికొచ్చిన పంట అమ్మేందుకు రోజుల తరబడి మిల్లర్ల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నాడు. పది రోజుల క్రితం వరకు సన్నరకం ధాన్యం రూ.2800లకు కొనుగోలు చేసిన మిల్లర్లు ఒక్కసారిగా ధరలు తగ్గించారు. మిల్లర్లు సిండికేట్‌గా మారి క్వింటా ధాన్యానికి రూ.2000, 1900,1800ల ధర చెల్లిస్తున్నారు.

2లో..



## అడుగంటిన ఆశలు



- నీళ్ళు అందక ఎండుతున్న పంటలు
- బోర్లు వేసి బావురమంటున్న అన్నదాతలు

**భువనగిరి, ప్రభాతవార్త :** దశాబ్ధ కాలం తరువాత భూగర్భజలాలు అడుగంటి పోవడంతో యాదాద్రి భువనగిరి జిల్లాలో తరువు చేస్తుంది. ఏ గ్రామంలో చూసిన ఎండిపోయిన పంట చేనులను మూలజీవాలకు వేస్తున్న దృశ్యాలే దర్శనమిస్తున్నాయి. జిల్లా పరిధిలోని మోటకొండూర్, గుండాల, ఆత్మకూరు(ఎం), మోత్కూరు, తదితర మండలాలలో భూగర్భ జలాలు పాతాలానికి పడిపోయి బోరుబావులు ఎండిపోయాయి. చిరుపొట్ట దశలో పంట చేన్‌లు బీటలు బారి ఎండిపోతున్న సంఘటనలను చూసి గుండెలు బాదుకుంటున్న వ్యవసాయ రైతాంగం దొరికిన చోటల్లే అప్పులు చేసి పంటలు కాపాడుకునేందుకు బోర్లు వేయిస్తున్నా ప్రయోజనం లేకుండా పోతుండడంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలని బక్కచిక్కిన బక్క రైతులు గుండెలు బాధుకుంటున్నారు.

2వ పేజీలో...



# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై నిఘా

మొదటి పేజీ తరువాయి

సూర్యాపేట జిల్లాలో 1201 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. 234 కేంద్రాలను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించారు. నల్గొండ జిల్లాలో 1,766 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. 439 కేంద్రాలను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 812 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. 392 కేంద్రాలను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించి పటిష్టమైన ఏర్పాట్లు చేసేందుకు ఎన్నికల యంత్రాంగం సమాయత్తం అవుతుంది. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలతోపాటు, సమస్యాత్మక గ్రామాలలో సైతం పోలీసు శాఖ గట్టి నిఘా ఉంచింది. స్థానిక పోలీసులతో కేంద్ర రిజర్వ్ బలగాలతో పట్టణాలు, మండలాల్లో కవాతు నిర్వహిస్తున్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సహకరించాలని ప్రజలను చైతన్య పరుస్తూ కవాతు చేస్తున్నారు. ఘర్షణ జరిగే ప్రాంతాలను గుర్తించి ముందుగా ఆయా ప్రాంతాల్లో కవాతులు చేపడుతున్నారు. సూర్యాపేట జిల్లా ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో ఉండడంతో చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి తనిఖీలు ముమ్మరం చేశారు. చింతలపాలెం, మట్టపల్లి, బాలకీడు, తదితర ప్రాంతాలను చెక్‌పోస్టుల వద్ద నిఘా పెంచారు. తనిఖీలు ముమ్మరం చేయడంతో మిర్యాలగూడెంలో ఈ 18న రూ.5.73 కోట్లు విలువ గల బంగారం పట్టుకున్నారు. మిర్యాలగూడ నుంచి కోదాడకు బంగారం ఏజెన్సీలకు సరఫరా చేయడానికి తీసుకెళ్తున్నట్లు చెప్పినప్పటికి ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో అందుకు సంబంధించిన పత్రాలను చూపించకపోవడంతో పోలీసులు సీజ్ చేశారు. ఈ క్రమంలో ప్రజలు మరింత అప్రమత్తం అయ్యారు. చెక్‌పోస్టుల వద్ద 24 గంటల పాటు వాహనాల తనిఖీలను చేస్తుండడంతో జాగ్రత్త పడుతున్నారు. కేంద్ర బలగాలతో గస్తీలు నిర్వహిస్తున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల అధికారుల పర్యవేక్షణ రోజు రోజుకు పెరుగుతుంది. మద్యం, నగదు, అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించారు. నల్గొండ జిల్లాలోని ఆరు నియోజకవర్గాలకు 112 మంది రూట్ అధికారులను నియమించారు. అంతరాష్ట్ర చెక్‌పోస్టుల వద్ద స్థానిక పోలీసులు, కేంద్ర బలగాలు తనిఖీలు ముమ్మరం చేశాయి. ఇదిలా ఉండగా కేంద్ర ఎన్నికల సంఘం వయో వృద్ధులు, ఇంటి నుంచే ఓటు వేసేందుకు ఆను వయస్సును 80 నుంచి 85 సంవత్సరాలకు పెంచారు. గడిచిన శాసనసభ ఎన్నికల్లో ఇంటి నుంచే ఓటు వేసే అవకాశాన్ని వృద్ధులకు కల్పించారు. అప్పుడు 87 ఉన్న వారు ఇంటి నుంచే ఓటు వేశారు. జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం 85 సంవత్సరాలు ఉన్నవృద్ధులు మాత్రమే ఇంటి నుంచి ఓటు వేసే అవకాశాన్ని కల్పించారు. వృద్ధులు పోలింగ్ కేంద్రాలకు వచ్చి క్యూలో నిలబడి ఓటు వేయాలంటే ఇబ్బందికరంగా మారడంతో గుర్తించిన ఎన్నికల కమిషన్ ఇంటి నుంచే ఓటు వేసే అవకాశాన్ని కల్పించింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 నియోజకవర్గాల్లో ఇంటి నుంచి ఓటు వేసేందుకు 85 సంవత్సరాలు ఉన్న వృద్ధులు ధరఖాస్తు చేసుకోవాల్సి ఉంది. ఈ నెల 22 నుంచి ధరఖాస్తులను స్వీకరిస్తారు. ఏప్రిల్ 22 వరకు ధరఖాస్తులను చేసుకోవాల్సి ఉంటుంది. ఫామ్ డీ ద్వారా రిటర్నింగ్ అధికారులు ధరఖాస్తులు చేసుకోవాలి. ఆయా గ్రామాలో బీఎల్‌వోల వద్ద కూడా ధరఖాస్తులు అందుబాటులో ఉన్నాయి. ఈ నెల 22 నుంచి 85 సంవత్సరాలు ఉన్న వృద్ధుల నుంచి ధరఖాస్తులు స్వీకరిస్తుండడంతో గ్రామాల్లో ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నారు. వయో వృద్ధులు పోలింగ్ కేంద్రాలకు వెళ్ళలేక కొందరు ఓటు హక్కును కూడా వినియోగించుకోలేక పోతున్నారు. ఓటు హక్కు ఎంతో ప్రాముఖ్యత కలిగి నందున నిరుపయోగం కాకుండా ఉండేందుకు వృద్ధులు సైతం వినియోగించుకునేలా కేంద్ర ఎన్నికల సంఘం ఇంటి నుంచి ఓటు అవకాశాన్నికల్పించింది. ఈ మేరకు ఆయా గ్రామాల్లో అధికారులు విస్తృతంగా ప్రచారం చేస్తూ ఓటర్లను చైతన్య పరుస్తున్నారు.



# అడుగంటిన ఆశలు

మొదటి పేజీ తరువాయి

ఇదిలా ఉండగా గుండాల, మోత్కూరు, ఆత్మకూరు, ఆలేరు తదితర వ్యవసాయ రైతాంగం పక్కనే ప్రవహిస్తున్న బిక్కేరు వాగులో ఫిల్టర్ బోర్లు



వేసుకుని జీవనం గడుపుతున్నప్పటికి భూగర్భ జలాలు ఇటీవల అడుగంటి పోవడంతో బోరు బావులన్ని ఎండిపోతున్నాయి. గత్యంతరం లేక పంటలను కాపాడుకోవడానికి కొన్ని గ్రామాల రైతులు ట్యాంకర్ల ద్వారా నీటిని తెప్పించుకుని కాపాడుకోవాల్సి దుస్థితి నెలకొన్నది. ఇంతటి కరువు దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్న అన్నదాతలకు బాసటగా నిలవాల్సిన అధికారులు సైతం కనికరం చూపకుండా గతంలో తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించాల్సిందేనంటూ తీవ్ర మానసిక వేధింపులకు గురి చేస్తున్నారని పలు రైతు కుటుంబాలు ఆరోపిస్తున్నాయి. ఇప్పటికైనా ఎండిపోయిన పంటలను చూసి బారువుమంటున్న అన్నదాతలకు ఆపన్నహస్తం అందించడానికి ప్రభుత్వ పంట నష్టం వివరాలను నివేదికలో పంపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. జిల్లాను వేటాడుతున్న కరువు రక్కసి నుంచి కాపాడేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను రైతుల ముందు ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# నకిలీ మహిళా ఎస్ఐ అరెస్టు

మొదటి పేజీ తరువాయి

ఎస్సై యూనిఫార్మ్ కుట్టించుకుని, ఐడి కార్డు చేయించి ఎస్సైగా చలామణి అయ్యింది. కేవలం కుటుంబం వరకే తన అబద్ధం ఉంటే బాగుండు కానీ తన అబద్ధాన్ని నిజంగా చలామణి చేయడానికి వెనకాడలేదు.శంకర్‌పల్లిలో విధులు నిర్వహిస్తున్నట్లుగా నమ్మించిన మాళవిక నార్కట్‌పల్లిలో ఎస్సైగా చలామణి అయ్యింది.యునిఫాంలోనే ఆలయాల్లో వీఐపి దర్శనాలు, ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లడం , పనులు చేయించడం వంటివి చేయడంతో పాటు ఇన్స్‌టాగ్రామ్‌లో యునిఫాంతోనే రీల్స్ కూడా చేసింది.ఆఖరికి పెళ్ళి సంబంధం చూసేందుకు కూడా యూనిఫాంలోనే వెళ్ళింది.కాగా తాజాగా పెళ్ళి సంబంధం చూసిన వారి ఇంటి వారు ఆమె గురించి తెలుసుకోడానికి తమ సమీప బంధువులతో పై అధికారులను సంప్రదించగా అక్కడా మాళవిక మోసం బయటపడింది.దీంతో పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.నేరాలను అరికట్టే పోలీసు వృత్తినే అడ్డు పెట్టుకుని నకిలీ ఎస్సైగా చలామణి అయ్యి ప్రజలను మోసం చేసిన మాళవికకు తగిన శిక్ష పడడంతో అందరికీ మరోమారు ఎవరు ఎంతటి సాహసానికి ప్రయత్నించరని పలువురు అభిప్రాయపడ్డారు.




# ధాన్యం రైతులను దోచుకుంటున్న మిల్లర్లు..



మొదటి పేజీ తరువాయి

రెండు రోజుల క్రితం జిల్లా అదనపు కలెక్టర్ వచ్చి మద్దతు ధరకు ధాన్యాన్ని కొనాలని, అన్ని మిల్లుల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని ఆదేశించారు. స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ సైతం బుల్లెట్‌బండిపై తిరిగి మిల్లర్లను కలిసి మద్దతు ధర చెల్లించాలని కోరారు. అధికారులు ప్రజాప్రతినిధుల మాటలు బేఖాతరు చేస్తూ కొత్త మిల్లులు తెరవకపోగా నిన్నమొన్నటి వరకు కొనుగోలు చేసిన మిల్లులను మూసివేశారు. దీంతో నల్లగొండ, ఖమ్మం, సాగర్ రోడ్ల వెంట వందలాది ట్రాక్టర్ల ధాన్యంతో రైతులు రోజుల తరబడి బారులు తీరి ఉంటున్నారు.

**ఇతర జిల్లాల ధాన్యం కట్టడి చేయడంలో విఫలం:**

వరి కోతలు ముమ్మరం కావడంతో ఇతర జిల్లాల నుండి సైతం మిర్యాలగూడ మిల్లులకు ధాన్యం రాక మొదలైంది. ఇదే అదనుగా మిల్లర్లు ధాన్యం ధరలు ఒక్కసారిగా తగ్గించారు. ధాన్యం ధర తగ్గకుండా ఉండేలా గత ప్రభుత్వ హయంలో ఇతర జిల్లాల నుండి ధాన్యం రాకను పూర్తిగా కట్టడి చేసేవారు. రెవిన్యూ పోలీస్‌శాఖల అధికారులు రాష్ట్ర జిల్లా సరిహద్దుల వద్ద నిఘా ఉండేవారు..దీంతో ఏపి సహా సూర్యాపేట జిల్లా ధాన్యం రాకుండా అడ్డుకునేవారు. రబీ ధాన్యం సేకరణకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో పాటు సరిహద్దుల కట్టడి చేయడంలో విఫలమైంది. దీంతో ఇతర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున ట్రాక్టర్ల ద్వారా ధాన్యం మిర్యాలగూడ మిల్లులకు చేరుతుంది. ఇదే అదనంగా మిల్లర్లు క్వింటా సన్న రకం ధాన్యాకి సుమారు వెయ్యి రూపాయలు తక్కువగా కొనుగోలు చేస్తూ రైతులను ఇబ్బంబడి పెడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.





# వికలాంగులకు ఇచ్చిన హామీ అమలు చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 19 ప్రభాతవార్త



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దెల రాజేష్ అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతిపత్రం అందించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీలో వెంటనే వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. వికలాంగులకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్కార్ త్వరితగతిన అమలుచేయకుంటే రాష్ట్ర వ్యాప్త ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వికలాంగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా ఆర్టీసిలో మహిళలకు ఉచిత ప్రయాణం కారణంగా వికలాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆర్టీసీ బస్సుల్లో వికలాంగులకు కేటాయించిన సీట్లలో కూడా మహిళలు కూర్చుంటు తమ సీటును తమకు ఇవ్వమని అడిగితే వికలాంగులతో ఘర్షణకు దిగుతున్నారని వెంటనే ఈ విషయంపై ప్రభుత్వం స్పందించి వికలాంగులకు న్యాయంచేయాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అయినా రూ.6వేలు పెన్షన్, బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీ, వికలాంగుల హక్కుల చట్టం 2016 అమలులాంటి అంశాలను త్వరితగతిన అమలు చేయాలని కోరారు.

# గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగంపై విచారణ

వారంలోగా విచారణ పూర్తిచేస్తామన్న అధికారులు

నిధులు రికవరీ చేయించాలన్న గ్రామస్తులు

ఏ విచారణకైనా సిద్ధం అంటున్న మాజీ సర్పంచ్

*గుర్రంపోడ్, మార్చి 19, ప్రభాతవార్త:*
గుర్రంపోడ్ మండల పిట్టలగూడెం గ్రామపంచాయతీలో నిధుల దుర్వినియోగం అయినట్లు వచ్చిన ఫిర్యాదులపై దేవరకొండ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రామచంద్రారెడ్డి మంగళవారం విచారణ చేపట్టారు. ఎలాంటి పనులు చేపట్టకుండా ఎంబిలు చేసి రికార్డులు రాసి నిధులు కాజేసారని ఆ గ్రామ సర్పంచ్ పోలె రాములమ్మపైన అదే గ్రామానికి చెందిన రాజశేఖర్ జిల్లా పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో రికార్డుల్లో నమోదు చేసిన పనులపై అధికారులు విచారణ చేపట్టారు. 16 ఎంబిలలో 7 ఎంబిలపై విచారణ చేపట్టామని, మిగిలిన వాటిపై వారంలోగా విచారణ పూర్తి చేస్తామని ఈఈ రామచంద్రారెడ్డి తెలిపారు. ఇదే విషయమై గ్రామ సర్పంచిని వివరణ కోరగా పంచాయతీ నిధులు రూపాయి కూడా దుర్వి



నియోగం కాలేదని, ఇదంత గిట్టని వారు చేసే దుష్ప్రచారం అని, ఎలాంటి విచారణకైనా సిద్ధం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ నర్సింహారెడ్డి, ఏఈ శ్రీనివాస్‌రావు, మాజీ సర్పంచ్ పోలె రాములమ్మ, ఫిర్యాదుదారుడు రాజశేఖర్, గ్రామస్తులు కిరణ్, శశిధర్, సుధాకర్, చంద్రమౌళి, స్వామి, అనిల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీశ్రీశ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణోత్సవ వేడుకలు





*చౌటుప్పల్, మార్చి 19 ప్రభాతవార్త*
చౌటుప్పల్ మున్సిపాలిటీలోని వలిగొండ రోడ్డులో గల శ్రీశ్రీశ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలను మంగళవారం కడు కమనీయంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ సుర్కంటి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయంలో ఉదయం సుప్రభాతం, గణపతి పూజ, నవగ్రహ పూజ, ఉదయం 10 గంటలకు ఎదుర్కోళ్లను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం 11.30 గంటలకు శ్రీశ్రీశ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాలను అత్యంత కన్నుల పండుగగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోత్సవాల మధ్య భక్తుల జయజయ ధ్వనులు, ఓం శ్రీ వెంకటేశ్వర స్వామియే నమహ అంటూ వేలాది మంది భక్తులు చేసిన నినాదాలు ఆలయ పరిసరాలు పిక్కటిల్లాయి. స్వామి వారికి మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు-సంధ్య దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు. కల్యాణ మహోత్సవం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన రథంపై ఉత్సవ మూర్తులను ప్రతిష్టింపజేసి పట్టణ పురవీధుల గుండా రథోత్సవం నిర్వహించారు. వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, ఆలయ ప్రధాన కార్యదర్శి పాశం సంజయ్‌బాబు, నాగిళ్ల రామచంద్రం, సుర్కంటి కనకారెడ్డి, ఆకుల శ్రీకాంత్, చెవ గోని వెంకటేశం, ఉప్పాగుల రమేష్, కొరగోని లింగస్వామి, కాంటెట్టి భాస్కర్, పోలోజు శ్రీధర్‌బాబు, బడుగు మాణిక్యం, బొంగు జంగయ్యగౌడ్, బొబ్బిళ్ల మురళి, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, కొసనం రాంరెడ్డి, ముత్యాల మోహన్‌రెడ్డి, కానుగు శేఖర్, ఆలయ అర్చకులు సంతోష్‌కుమార్ శాస్త్రి, పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. తదితరులున్నారు.

## వ్యక్తిత్వంలోని నిజమైన విద్య దాగి ఉంటుంది. : డా॥మద్దిలేటి

ముగిసిన ఎన్ఎస్ఎస్ క్యాంపు

**బీబీనగర్, మార్చి 19 ప్రభాతవార్త** మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ శిక్షణ మహిళా కళాశాల ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంపు లక్ష్మీదేవిగూడెం రాఘవాపురం గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ క్యాంపులు గత వారం రోజులుగా నిర్వహించారు. మంగళవారం ముగింపు సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ సెల్ కో-ఆర్డినేటర్ డా॥మద్దిలేటి పసుపుల మాట్లాడుతూ నిజమైన విద్య అనేది మన వ్యక్తిత్వంలో కనిపిస్తుందన్నారు. ఇలాంటి ఎన్ఎస్ఎస్ క్యాంపులు చేసే సందర్భంలో వ్యక్తిత్వ వికాసం జరుగుతుందన్నారు. నైపుణ్యం, దృఢ సంకల్పం అభివృద్ధి చెందడానికి ఇలాంటి క్యాంపులు దోహద పడుతాయన్నారు. క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడపడానికి ప్రత్యేక క్యాంపులు ఎంతో మేలు చేస్తాయన్నారు. రెండు గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ టీం అంగన్వాడి కేంద్రాలు, ప్రాథమిక పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు



పౌష్టికాహారం ప్రాదాన్యత వివరించారు. క్యాంపు ముగింపు రోజున గ్రామస్తులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్‌తో తమకు ఎంతో అనుబంధం ఏర్పడిందని, వారు వెళ్లిపోతున్నందుకు బాధగా ఉందని విచారం వ్యక్తం చేశారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, వాలంటీర్స్, గ్రామస్తులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సేవా భావాన్ని పెంపొందించడంలో ఎన్ఎస్ఎస్ బృందం ఎప్పుడూ ముందుంటుందని తెలియజేశారు.

## వేసవి కాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి : ఎంపిపి సుధాకర్‌గౌడ్

**బీబీనగర్, మార్చి 19 ప్రభాతవార్త** వేసవి కాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలకు తాగునీరు, ఆరోగ్య పరమైన విషయాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాస్‌రెడ్డి, తహశీల్దార్ శ్రీధర్, ఎంపిటిసిలు గోళి నరేందర్‌రెడ్డి, గోరుకంటి బాలచందర్ తదితరులున్నారు.



## నేడు విద్యుత్‌కు అంతరాయం

*హాలియా, ప్రభాతవార్త, మార్చి 19:*
హాలియా సబ్‌స్టేషన్ పరిధిలో బుధవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం ఏర్పడనున్నట్లు హాలియా ఏఈ బాలుమంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కరెంటు లైన్‌లకి తగులుచున్న చెట్ల కొమ్మలను తొలగించుటకు 132 కేవీ ఈహెచ్‌టీ సబ్‌స్టేషన్ ఈశ్వర్‌నగర్ నుండి వచ్చే 33 కేవీ హాలియా ఫీడర్ విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. దీంతో హాలియా సబ్‌స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలు, హాలియా మున్సిపాల్ టౌన్, అనుముల, అనుముల వారిగూడెం, ఇబ్రహీంపేట, ఈశ్వర్‌నగర్, మదారిగూడెం, పేరూరు, హజారీగూడెం సబ్‌స్టేషన్ పరిధిలోని నాయుడుపాలెం అలీనగర్, చల్మారెడ్డిగూడెం, కొట్టాల, వీర్లగడ్డతండా, అంజనేయతండా, గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ గృహ, వాణిజ్య, వినియోగదారులు, రైతులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## కాంగ్రెస్ కార్యదర్శిగా మధు యాదవ్

*నాగార్జునసాగర్, మార్చి 19, ప్రభాతవార్త:*



నాగార్జునసాగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా మోర మధు యాదవ్‌ను నియమిస్తూ నియామక పత్రాన్ని మంగళవారం నాగార్జున సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి తన నివాసంలో అందజేశారు. వీరితోపాటు జిల్లా యూత్ అధ్యక్షులు రాజా రమేష్ యాదవ్ ఉన్నారు. ఈ సందర్భంగా మోర మధు మాట్లాడుతూ తనను నియోజకవర్గ కార్యదర్శిగా నియమించినందుకు మాజీ మంత్రివర్యులు జానారెడ్డి ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి, రఘువీర్‌రెడ్డి, లింగారెడ్డి, గడ్డంపల్లి బ్రదర్స్, పగడాల నాగరాజు, గాలి సైదిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుదాఘాతానికి గురై పాడిగేదె మృతి

*సంస్థాన్‌నారాయణపురం, మార్చి 19 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండలం గుజ్జ గ్రామానికి చెందిన బొల్లెం మల్లయ్యకు చెందిన పాడిఆవు ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది. ఈ ప్రమాదంలో సుమారు రూ.60 వేల పాడిఆవు మృతి చెందడంతో తనకు తీవ్ర నష్టం జరిగిందని, ప్రభుత్వం స్పందించి తగు పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు.

## మల్లు స్వరాజ్యాం ఆశయ సాధన కోసం పాటుపడాలి

*చౌటుప్పల్, మార్చి 19 ప్రభాతవార్త*
స్వర్గీయ మల్లు స్వారాజ్యం ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త సైనికులా పనిచేయాలని పలువురు సిపిఎం నాయకులు పేర్కొన్నారు. మల్లు స్వరాజ్యం ద్వితీయ వర్ధంతి వేడుకలను స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవన్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూల మలాలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, మండల కార్యదర్శి గంగదేవి సైదులు, ఎండి.పాషా, బండారు నర్సింహ, కొండె శ్రీశైలం, ఆదిమూలం నందీశ్వర్, శ్రీనివాస్‌రెడ్డి, బత్తుల దాసు, దశరథ, శేఖర్, సాలయ్య, బోయ యాదయ్య తదితరులున్నారు.



# ఆధ్యాత్మిక సంద్రంలో కోదాడ

-వేద పండితులు మంత్రోచ్చారణలతో మారుమోగుతున్న కోదాడ

-బంధువులతో కిటకిటలాడుతున్న ఇండ్లు

-పండుగ వాతావరణంలో కోదాడ ప్రజలు

-పుట్టింటి వారికి మెట్టినింటి వారికి బట్టలు పెట్టాలని సాంప్రదాయంలో కోదాడ వాసులు



*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*

కోదాడ కోదండ రామస్వామి దేవాలయంలో ప్రతిష్ట మహోత్సవాల సందర్భంగా పట్టణంలో పండుగ వాతావరణం అలుముకుంది. బుధవారం ధ్వజ స్తంభామ్, మహా అన్నదానాలు, ప్రత్యేక పూజలు ఉండడంతో ఇప్పటికే బంధువులతో ఇళ్లు కిటకిటలాడుతున్నాయి. పుట్టింటి వారికి మెట్టినింటి వారికి బట్టలు పెట్టాలని సాంప్రదాయంలో కోదాడ వాసులు ఉన్నారు.

**-కనుల పండువగా ప్రతిష్ట మహోత్సవాలు...**

నాలుగవ రోజు యాగశాల వద్ద ఉత్సవాల్లో భాగంగా మంగళవారం వేద పండితులు తెల్లవారు జాము నుండే విశేష పూజలు, హోమాలు నిర్వహించారు. ఆంజనేయ స్వామికి విశేష అభిషేకం, మన్యసూక్త హవనం, నిత్య కార్యక్రమాలు కనుల పండువాగ జరిపారు. మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, రమేష్ దంపతులతో పాటు పట్టణ ప్రముఖులు యాగశాల వద్ద యజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీరాముల వారు చెన్నకేశవ స్వామి అవతారంలో పంచాయుధాలు ధరించి భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం నేడు ప్రతిష్టించబోయే దేవతల విగ్రహాలను దేవాలయం వద్దకు ఊరేగింపుగా తీసుకువెళ్లారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.




# ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎన్నికలే కీలకం




*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*

భారతదేశ అభివృద్ధి ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎన్నికలు కీలకమని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలు నేపథ్యంలో మంగళవారం కోదాడలోని త్రివేణి డిగ్రీ కాలేజ్‌లో సమాచార హక్కు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటరు అవగాహన సదస్సు కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలు కీలకమని చెప్పారు. దేశ భవిష్యత్తును నిర్దేశించే ఎన్నికలలో ఓటు హక్కు ఉన్న ప్రతి పౌరుడు ఓటును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఆర్‌డీఓ సూర్యనారాయణ, డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్, అడ్వకేట్ కన్నెబోయిన ఉషారాని, వాగ్దేవి, విద్య సంస్థల చైర్మన్(ఆర్‌ఏసీఈ) బాణాల వసంత వెంకటరెడ్డి, నల్లగొండ కోఆర్డినేటర్ సిరికొండ శ్రీనివాస్, కోదాడ టౌన్ ఎస్ఐ రంజిత్ రెడ్డి, జనవిజ్ఞాన వేదిక చందా శ్రీనివాస్, రామ రమేష్, మేకల శ్రీహరి, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఒత్తిడి తేలేదని ప్రమాణం చేసేందుకు సిద్ధమెనా..?

-సీపీఐ మండల కార్యదర్శి బద్దం కృష్ణారెడ్డి



**అనంతగిరి ప్రభాతవార్త:** ప్రభుత్వ నిబంధనల ప్రకారం, ఇంటిని కూల్చేందుకు సహకరిస్తున్నప్పటికీ, కావాలని ఆర్‌ఓడబ్ల్యూ మార్కింగ్ పెట్టిన దానిని కాదని ఇల్లు మొత్తం కూల్చేందుకు అధికార పార్టీ నాయకులు అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చారని, ఈ విషయమై నేను ఎక్కడ ప్రమాణం చేసేందుకు సిద్ధమని అనంతగిరి సిపిఐ పార్టీ మండల కార్యదర్శి బద్దం కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీపై ఏటువంటి ఆరోపణలు చేయడం లేదని ఆ పార్టీలో ఉన్నటువంటి కొంతమంది గ్రామంలోని నాయకులు చేస్తున్న పనులపై ప్రశ్నిస్తున్నానన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించేందుకు మా పార్టీ తరపున ఎక్కడైనా, ఎప్పుడైనా నేను సిద్ధంగా ఉంటానని మరొకాసిర ఆయన స్పష్టం చేశారు.

## ముగిసిన బార్ అసోసియేషన్ నామినేషన్‌ల ప్రక్రియ

**కోదాడ రూరల్,ప్రభాతవార్త:** కోదాడ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక కోసం ఈనెల 28న నిర్వహించే ఎన్నికల ప్రక్రియలో భాగంగా మంగళవారం నామినేషన్‌ల ప్రక్రియ ముగిసింది. నామినేషన్‌ల ప్రక్రియలో భాగంగా బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి గాలి శ్రీనివాస్ నాయుడు, చింతకుంట్ల రామిరెడ్డి, నాళం రాజయ్య, ఎస్ఆర్‌కె మూర్తి, ఎలకా సుధాకర్ రెడ్డి, సాధు శరత్‌బబులు తమ నామినేషన్లు దాఖలు చేశారు. ఈ నెల 21వ తేదీన నామినేషన్ల పరిశీలన అనంతరం అర్హత కలిగిన నామినేషన్లు వివరాలను ప్రకటించనున్నట్లు ప్రధాన ఎన్నిక అధికారి వెజెళ్ళ రంగారవు, ఉప ఎన్నికల అధికారి షేక్ జానీపాష, సహాయ ఎన్నికల అధికారి ఆవుల మల్లికార్జున రావులు తెలిపారు. 22వ తేదీన నామినేషన్లు ఉప సంహరణ అనంతరం పోటీలో ఉండే వారు విరవాలు ప్రకటించి, 28వ తేదీన ఎన్నికలు జరిపి, అదే రోజు సాయంత్రం కౌంటింగ్ నిర్వహించి గెలుపొందిన వారి వివరాలు ప్రకటించనున్నట్లు వారు తెలిపారు.

## ఎస్ఎస్‌సి సెంటర్లు పరిశీలించిన డిఈఓ

*మునగాల ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని ఎస్ఎస్‌సి సెంటర్లను మంగళవారం అశోక్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని, ఎలాంటి మాస్ కాఫీ పాల్పడకుండా చూడాలన్నారు. నిర్వహణ ఏర్పాట్లు పరిశీలించి హాజరు శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. 267 మంది విద్యార్థులకు ముగ్గురు విద్యార్థులు హాజరు కాలేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హై స్కూల్‌లో చీఫ్ సూపర్డెంట్‌గా డి.సీతారామరాజు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ నాగరాజు, న్యూప్రజ్ఞ హై స్కూల్‌లో చీఫ్ సూపర్డెంట్‌గా శౌర్య, డిపార్ట్మెంట్ ఆఫీసర్ వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

## నేలమార్రి గ్రామంలో నీటి సమస్య లేకుండా చేయడమే ప్రధాన లక్ష్యం

-మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి



**మునగాల ప్రభాతవార్త:** మండల పరిధిలోని నేలమార్రి గ్రామంలో నీటి సమస్యను గుర్తించి త్రాగు నీరు కోసం నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి, కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిలు నేలమార్రి ఎస్సీ కాలనీకి గ్రామాలకు రూ.2లక్షలు మంజూరు చేయడం జరిగింది. మంగళవారం నేలమర్రి ఎస్సీ కాలనీలో బోరు పైప్‌లైన్‌కి మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పైప్ లైన్ బోరు వేయించి మిట్ట గూడెం నేలమారి గ్రామాలకు ప్రజల 10 సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న నీటి సమస్యను పరిష్కరించటం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నలబోలు సతీష్ రెడ్డి, మాజీ సర్పంచ్ బిక్షం రెడ్డి, ఇంద్రారెడ్డి, వీరారెడ్డి, సుందరయ్య, హరిసు వెంకన్న, మణికర, రాములు, జకరయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన డీఈవో

*నడిగూడెం,మార్చి19, ప్రభాతవార్త:*

మండలకేంద్రమైన నడిగూడెంలో రెండు 10వ తరగతి పరీక్ష కేంద్రాలను మంగళవారం జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ తనిఖీ చేశారు. విద్యార్థులు హాజరు శాతం పరీక్షల నిర్వహణ తదితర అంశాలను ఛీఫ్‌సూపరింటెండెంట్‌లను అడిగి తెలుసుకున్నారు. ప్రశాంతంగా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని సూచించారు. నడిగూడెం గురుకుల పాఠశాల కేంద్రంలో 141 మంది విద్యార్థులు బాలుర ఉన్నత పాఠశాల కేంద్రంలో 157 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. తహసిల్దార్ హేమమాలిని ఎంపీడీవో సయ్యద్‌ఇమాం, పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో ఛీఫ్ సూపరింటెండెంట్‌లు సీ.హెచ్.ధనవిజయలక్ష్మి, శోభన్ బాబు, డిపార్టుమెంటల్ ఆఫీసర్‌లు రాములు, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## అమరుల ఆశయాలు ఆదర్శంగా తీసుకోవాలి

*నడిగూడెం,మార్చి19, ప్రభాతవార్త :*



సీపీయం సీనియర్ నాయకురాలు తెలంగాణ సాయుధ పోరాట రైతాంగ యోధురాలు మల్లు స్వరాజ్యం రెండవ వర్ధంతిని స్థానికంగా మంగళవారం సీపీయం ఆధ్వర్యంలో నిర్వహించారు. నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల సీపీయం కార్యదర్శి బెల్లకొండ సత్యనారాయణ మాట్లాడుతూ .. పేద ప్రజల విముక్తికోసం నిరంతరం పోరాటాలు చేసిన ఘనత మల్లు స్వరాజ్యానికి దక్కుతుందనిఅన్నారు. ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించిందని అన్నారు. నవాబులకు వ్యతిరేకంగా పోరాటలు చేసిందన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఆమె నిర్వహించిన పాత్ర ఎనలేనిదని అన్నారు. అమరుల ఆశయాలు ఆదర్శం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీయం నాయకులు బెల్లకొండ వెంకటేశ్వర్లు, ఏనుగుల వీరాంజనేయులు, సుధాకర్‌రెడ్డి, దుర్గారావు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## భూ సదస్సును జయప్రదం చేయండి

*నడిగూడెం,మార్చి19, ప్రభాతవార్త :*

ఈ నెల 23న రాష్ట్ర వ్యాప్తంగా పోడు, సాగుభూములకు పట్టాలు ఇవ్వాలని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని నిర్వహించే భూ సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ రైతాంగసమితి రాష్ట్ర అధ్యక్షుడు జక్కుల వెంకటయ్యఅన్నారు. రామాపురం గ్రామంలో 190 సర్వే నెంబర్‌లో 2200 ఎకరాల భూ సమస్య ఉన్నందున సాగు చేసుకుంటున్న రైతులందరికి పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. గ్రామంలో దివంగత బండారుయాలాద్రి స్థూపం వద్ద తెలంగాణ రైతాంగ సమితి కరపత్రాలను విడుదల చేశారు. భూ సదస్సుకు పెద్దఎత్తున రైతులు తరలి వచ్చి విజయవంతం చేయా లన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.2లక్షల పంటల రుణాలను మాఫీ చేస్తా మన్నారు. హామీ ఇచ్చిననేపథ్యంలో అమలు చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఆ సంఘం నాయకులు మాదవరెడ్డి, రామకృష్ణ, వీరస్వామి, వీరయ్య, కోటయ్య, గురువయ్య, ధనమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో యువత పోరాడాలి

**-సిపిఎం జిల్లా కార్యదర్శి సుధాకర్ రెడ్డి**

*నల్లగొండ అర్బన్, ప్రభాతవార్త ప్రతినిధి:-*

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం స్మృతి సిపిఎం, ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ద్వితీయ వర్ధంతి సందర్భంగా దొడ్డి కొమురయ్య భవనంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి దొడ్డి కొమురయ్య భవనంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్లు స్వరాజ్యం కమ్యూనిస్టు సిద్ధాంతాలను దృఢంగా నమ్మి 16 ఏళ్ల వయస్సులో ఉద్యమంలోకి వచ్చారన్నారు. తెలంగాణలో భూమి, భుక్తి, వెట్టిచాకిరి, బానిసత్వానికి వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో ఆమె పాల్గొన్నారని తర్వాత కాలంలో గెరిల్లా పోరాటంలో మహిళలను చేర్చుకోవటం వారికి శిక్షణ ఇవ్వటంలో ఆమె కీలక పాత్ర పోషించారన్నారు. రాష్ట్రంలో సారా వ్యతిరేక ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. నైజాం నవాబు పాలనలో అరాచకాలు రజాకారుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా నిర్వహించిన ఉద్యమాన్ని మల్లు స్వరాజ్యం ముందుండి నడిపించారన్నారు.



వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో మల్లు స్వరాజ్యం తుపాకీ పట్టి నైజాం సంస్థానానికి వ్యతిరేకంగా ప్రజాకారులకు సింహస్వప్నంగ నిలబడ్డారని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రజా ఉద్యమాల నిర్వహణలో ముఖ్యంగా మహిళలకు స్వరాజ్యం జీవితం ఆదర్శనీయమని తెలిపారు. ఆమె పోరాట స్ఫూర్తితో పాలకులు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా నేటి యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వీరారెడ్డి, సిపిఎం జిల్లా నాయకులు బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున మరియు తదితరులు పాల్గొన్నారు.

# మల్లు స్వరాజ్యం దేశానికి కాదు ప్రపంచానికి ఆదర్శమూర్తి



**-మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి**

**నల్లగొండ అర్బన్, మార్చి 19, ప్రభాతవార్త:-**

నైజాములకు ఎదురొడ్డి భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి దేశానికే కాదు ప్రపంచానికే మహిళా పోరాటపటిమను చాటి చెప్పిన ఆదర్శమూర్తి సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు, మాజీ తుంగతుర్తి ఎమ్మెల్యే మల్లు స్వరాజ్యమని నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం దేవరకొండ రోడ్డులోని సత్యవతి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మ్లు స్వరాజ్యం రెండో వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆమె చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించి అనంతరం మాట్లాడారు. మోకాళ్ళ చిప్ప మార్పిడి ఆపరేషన్ చేసిన డాక్టర్ మల్లు అరుణ్ కుమార్ రెడ్డి, ఎంవిఎన్ విజ్ఞాన కేంద్రం కన్వీనర్ అక్కినపల్లి మీనయ్య మాట్లాడుతూ మహిళలు ఇంటికే పరిమితమైన కాలంలో తుపాకీ చేత పట్టి, గుర్రం స్వారీ చేసి ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొని తెలంగాణ సాయుధరైతాంగ పోరాటాన్ని ముందుకు నడిపన వీర వనిత అని కొనియాడారు. ఆమె చేసిన ఉద్యమం దేశ స్వతంత్రం అనంతరం కూడా ఎన్నో మహిళా ఉద్యమాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. అందులో భాగంగానే ఈ ఏడాది మల్లు స్వరాజ్యం రెండో వర్ధంతి సందర్భంగా చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామానికి చెందిన బొక్క వినోదకి విజయవంతంగా శస్త్ర చికిత్సలు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యవతి హాస్పిటల్ యాజమాన్యం సూరపల్లి సత్యనారాయణ, డాక్టర్ రాం మనోహర్, డాక్టర్ చైతన్య, కంప్యూటర్ ఫ్యాకల్టీ శంకర్, అక్కినపల్లి శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# సహకార సంఘం విధులపై అవగాహన

*గరిడేపల్లి, మార్చి19 ప్రభాతవార్త*



ఇటీవల నూతనంగా ఎన్నికైన సహకార సంఘం చైర్మన్‌లకు హైదరాబాద్‌లో ఒకరోజు శిక్షణ అందించారని రాయినిగూడెం సహకార సంఘం చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతు సహకార సంఘం నిర్వహించాల్సిన విధులు, రైతులకు అందించాల్సిన దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలపై, సంఘం ద్వారా రైతులకు అందించే అన్ని విషయాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. సంఘం డైరక్టర్‌ల సహకారంతో మంత్రి ఉత్తమ్ ఆశిస్సులతో సంఘం అభివృద్ధే లక్ష్యంగా పనిచేయనున్నట్లు తెలిపారు. సంఘం పరిధిలోని గ్రామాల రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అవసరమైన వ్యవసాయ అవసరాలకు సంబంధించిన విత్తనాలు, యూరియా, ఇతర మందులు సరైన సమయంలో సక్రమంగా అందేవిధంగా కృషి చేస్తానని తెలిపారు. శిక్షణ అనంతరం సహకార సంఘం రాష్ట్ర డైరక్టర్ విజయలక్ష్మి చేతుల మీదుగా సర్టిఫికెట్ తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

# తహశీల్దారు కార్యాలయాన్ని పరిశీలించిన ఆర్డీవో

**తిరుమలగిరి, మార్చి 19, ప్రభాతవార్త:-**



మండల తహశీల్దారు కార్యాలయాన్ని సూర్యాపేట ఆర్డీవో వేణు మాధవరావు మంగళవారం పరిశీలించారు. ధరణిలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని తహశీల్దార్ కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. నేడు మున్సిపాలిటీలో చైర్మన్ పోతరాజు రజినిపై జరిగే అవిశ్వాస తీర్మాణ సందర్భంగా ఆ ప్రాంతంలో 144 సెక్షన్ విధించినట్లు తెలిపారు. ఆయన వెంట డిప్యూటీ తహశీల్దార్ జాన్ మహమ్మద్ సిబ్బంది ఉన్నారు.

# ప్రశాంతంగా పది పరీక్షలు

*డిండి,మార్చి 19,ప్రభాతవార్త*

పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని మండల విద్యాధికారి సొమ్యానాయక్ వెల్లడించారు. మండల కేంద్రంలో మంగళవారం రోజున రెండు పరీక్ష కేంద్రాలలో మోడల్ స్కూల్లో 154 మందికి 153 మంది పరీక్షకు హాజరయ్యారని, ఒక్కరు గైర్హాజరు అయినట్లు ఆర్‌పిఆర్‌పి గురుకుల పాఠశాలలో 218 మంది విద్యార్థులకు అందరూ హాజరైనట్లు ఎంఈఓ సామ్య నాయక్ తెలిపారు.

# వెంకన్న కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మంత్రి

**తిరుమలగిరి, మార్చి 19, ప్రభాతవార్త:-**



తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామానికి చెందిన పాలకుర్తి వెంకన్న తాడిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడి మృతి చెందగా రాష్ట్ర మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశానుసారం లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాలకుర్తి రాజయ్య, తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తీగల శ్రీధర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దారావత్ జుమ్మిలాల్ నాయక్ మృతిని కుటుంబానికి అందజేశారు. మృతునికి భార్య కుమార్తెకు అందజేశారు. ఆర్థికంగా ఎటువంటి భూమి కూడా లేదు కులవృత్తి మీద బ్రతుకుతెరువు జీవనం సాగిస్తున్నాడు అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మున్సిపాలిటీ అధ్యక్షుడు పేరాల వీరేష్, గుండెపురి గ్రామ శాఖ అధ్యక్షులు బోడ్డు బాలకృష్ణ, తిరుమలగిరి మండల యూత్ అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ యాదవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# రెండు ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**తిరుమలగిరి, మార్చి 19, ప్రభాతవార్త:-**



టిక్కిరివాగ్ నుండి మంగళవారం, అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా తమ ట్రాక్టర్లతో, బండకొత్తపల్లి నుండి తిరుమలగిరికి మరియు వేరోకరు తిరుమలగిరి నుండి వెలిశాలకు ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుబడి చేసి కేసులు నమోదు చేయనైనది. ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఎవరైనా సంబంధిత అధికారుల అనుమతి లేకుండ ఇసుక రవాణా చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొనబడును అని ఆయన చెప్పారు.

**పిడిఎస్ బియ్యం పట్టివేత....**



తిరుమలగిరి మండలంలో మంగళవారం నాడు ఉదయం కన్నారెడ్డికుంటతండా తండా మరియు చుట్టుప్రక్కల తండాల ప్రజల నుండి మోసపూరిత మాటలు చెప్పి తక్కువ ధరక ప్రభుత్వ పేద ప్రజలకు పంపిణీ చేసే రేషన్ బియ్యమును కొనుగోలు చేసి ఎక్కువ ధరకు కోళ్ళ ఫారంలకి అమ్ముటకు తరలిస్తున్న వ్యక్తులను పట్టుబడి చేసి వారి వద్దనుండి 13 బస్తాలు దాదాపు 5 క్వింటాల రేషన్ బియ్యం తరలించడానికి ఉపయోగించిన ఆటోను సీజ్ చేశామని ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

# మంద నియామకంతో బిఎస్పి మరింత బలోపేతం

**బిఎస్పి సీనియర్ నేత కత్తుల కాన్షీరామ్**

**కట్టంగూర్,మార్చి 19,ప్రభాతవార్త** బహుజన్ సమాజ్‌వాదీ పార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షులుగా బిఎస్పి సీనియర్ నాయకులు మంద ప్రభాకర్ నియామకంతో బిఎస్పి మరింత బలోపేతం అవుతుందని బిఎస్పి సీనియర్ నాయకులు, ఆపార్టీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు కత్తుల కాన్షీరామ్ వెల్లడించారు. ఈమేరకు నూతన అధ్యక్షులు మంద ప్రభాకర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా కాన్షీరామ్ మాట్లాడుతూ బిఎస్పి రాష్ట్రశాఖ అధ్యక్షులుగా మంద ప్రభాకర్‌ను ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాజ్యసభ సభ్యులు రాంజీగౌతమ్ నియమించారన్నారు. బిఎస్పిని జిల్లా వ్యాప్తంగా, నకిరేకల్ నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామగ్రామాన బలోపేతం చేయనున్నట్లు ఈసందర్భంగా కాన్షీరామ్ వెల్లడించారు.



# బంగారిగడ్డలో గ్రంథాలయ ఏర్పాటు

<u>చండూరు రూరల్,19మార్చి,ప్రభాతవార్త:</u>

జెడి లక్ష్మి నారాయణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లైబ్రరీలు స్థాపించే ప్రక్రియలో భాగంగా మంగళవారం బంగారిగడ్డ గ్రామంలో గ్రామస్తుల సహకారంతో కాళోజి గ్రంధాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు వివి లక్ష్మి నారాయణ మాట్లాడుతూ ఎవరైనా తమ గ్రామంలో గ్రంథా లయాలను స్థాపించాలంటే తమను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. లైబ్రరీకి కావలసిన పుస్తకాలు, ఫర్నిచర్‌ను అందించడానికి ఔత్సాహిక దాతలు ముందుకు రవాలని కోరారు. జెడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఇది 6వ లైబ్రరీ అని గతంలో ఏజెన్సీ ప్రాంతాలలో ఇచ్చామని, ముందుముందు తెలంగాణలో అన్ని ప్రాంతాలలో విస్తరిస్తామని తెలిపారు. యువకులలో పుస్తక పఠనం తగ్గిపోతుందని ఆవేధన వ్యక్తం చేశారు.




గ్రంధాలయాలను అభివృద్ధి చేసి యువకులను దేశభక్తులుగా తయారు చేయడమే తమ ఉద్దేశమన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఇన్చార్జ్ కవిత, సభ్యురాలు అపర్ణ, లైబ్రరీ ఇన్చార్జ్ మాదగోని నాగార్జున, మాజి సర్పంచులు పాల్వాయి సత్యనారాయణరెడ్డి బోయపల్లి భిక్షమయ్య, బోయపల్లి జంగయ్య, కర్నాటి వెంకటేశం, ఇరిగి రజనీకాంత్, సుంకరి తరుణ్, బోయపల్లి శ్రీకాంత్, కాటేపల్లి రాణా ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.




# చిరుధాన్యాలపై అవగాహన

<u>మర్రిగూడ,19మార్చి,ప్రభాతవార్త:</u>



మర్రిగూడ మండలం తర్పుతండా అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం పోషణ్ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆహారంలో చిరు ధాన్యాలు చేర్చుకోవాలని చిన్నారుల తల్లులకు సూచించారు. తృణ ధాన్యాలు రాగులు, సజ్జలు, కొర్రలు వంటివి ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల కలిగే ఉపయోగాలపై అవగాహన కల్పించారు. చిన్నారుల ఎత్తు, బరువు చూసి వారి పోషణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూర్వైజర్లు యశోద, అంగన్వాడీ టీచర్లు లక్ష్మి, శోభారాణి, ఆశాలు, తల్లులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీ భూదేవి శ్రీదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

<u>చండూరు,19మార్చి,ప్రభాతవార్త:</u>



కన్నుల పండుగగా శ్రీ భూదేవి శ్రీదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం మంగళవారం నిర్వహించారు. ప్రధాన అర్చకులు కందాల శ్రీనివాసచారి ఆధ్వర్యంలో తిరు కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. బ్రహ్మోత్సవాలకు సహకరించిన దాతలను పద్మశాలి సంఘం అధ్యక్షులు గుర్రం భిక్షమయ్య, కోమటి వీరేశం, దేవాలయ కమిటి అధ్యక్షులు రావిరాల నగేష్, గౌరవాధ్యక్షులు పులిపాటి ప్రసన్న, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు సత్యనారాయణలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కండేయ యువజన సంఘం, చేనేత కార్మిక సంఘం, మున్సిపల్ చైర్మన్ తోకల చంద్రకళ వెంకన్న, కౌన్సిలర్‌లు గుంటి వెంకటేశం, కోడి వెంకన్న, మంచుకొండ కీర్తి సంజయ్, జూలూరు ఆంజనేయులు, గంజి శ్రీనివాస్, రావిరాల చందన శ్రీనివాస్, గంజి యాదగిరి, జూలూరు శ్రీనివాస్, మాజి ఎంపిటిసిరాపోలు నారాయణ, గంజి వెంకటేశం, రాపోలు వెంకటేశం, పగిడిమర్రి కేశవులు, చిట్టిప్రోలు మహేష్, కర్నాటి శ్రీనివాస్, ఏలే సుదాకర్, ఏలే శేఖర్, చిట్టిప్రోలు వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపిటిసి కళావతిని పరామర్శించిన మాజీ ఎంపి బూర

<u>చిట్యాల రూరల్, మార్చి 19, ప్రభాతవార్త:</u>



చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి సభ్యురాలు బత్తుల కళావతి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది ప్రస్తుతం ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటుంది. సమాచారం తెలుసుకున్న భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యుడు, బిజెపి ఎంపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ మంగళవారం ఆమె ఇంటికి వెళ్ళి పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని, బాగోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సలహాలు పాటిస్తూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వైద్యపరంగా తగిన సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట బిజెపి నాయకులు కూనూరు సంజయ్ దాస్ గౌడ్, పొట్లపల్లి నర్సింహ్మ, కాటం సందీప్, హరీష్, గుండాల నరేష్, మహాలింగం తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలను పాటించాలి

<u>నార్కట్‌పల్లి, మార్చి 19 ప్రభాతవార్త</u>




పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా కేంద్ర ఎన్నికల సంఘం విధించిన నియమనిబంధనలను ప్రతీ ఒక్కరూ పాటించాలని వాటిని ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని నార్కట్‌పల్లి ఎస్సై ఎన్. అంతిరెడ్డి తెలిపారు. మంగళవారం ఎన్నికలకు సంబంధించిన తనిఖీలలో భాగంగా ఎటువంటి అనుమతులు లేకుండా సరైన ఆధారాలు లేకుండా తీసుకువెళుతున్న నగదు రూ. 3,04,500/- ను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియామవళి అమలులో ఉన్నందున ఎవరూ కూడా రూ. 50వేలకు మించి నగదును తమ వెంట ఉంచుకోరాదని, అత్యవసరమైతే తగిన బ్యాంకు ఆధారాలతో కూడిన డబ్బును మాత్రమే తమ వెంట ఉంచాలని ఆయన తెలిపారు. సరైన ఆధారాలను చూపించి పట్టుకున్న నగదును తిరిగి పొందవచ్చని ఆయన సూచించారు.

# ఘనంగా మల్లు స్వరాజ్యం వర్ధంతి

<u>మర్రిగూడ,19మార్చి,ప్రభాతవార్త:</u>




మండలంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ మల్లు స్వరాజ్యం రెండో వర్ధంతి సందర్భంగా మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ కామ్రేడ్ మల్లు స్వరాజ్యం భూమికోసం, భుక్తికోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడిన వీరనారి అని కొనియాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా తుంగతుర్తి నియోజక వర్గంలో భూస్వామ్య కుటుంబంలో జన్మించిన ఆమె చిన్ననాటినుండి ఎర్రజెండాతో భూస్వాములకు వ్యతిరేకంగా రజాకారులతో పోరాటం చేసిన వీరవనిత అన్నారు. ఆమె ఆశయాల సాధనకోసం యువతరం ఆమె అడుగు జాడల్లో నడవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎడ్ల నరసింహ, రాజునాయక్, మల్లేష్, రాజు, వెంకటయ్య, పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి తుమ్మల వీరారెడ్డి పరామర్శ



**<u>చిట్యాల రూరల్, మార్చి 19, ప్రభాతవార్త:</u>** సిపిఎం జిల్లా కమిటి సభ్యులు అవిశెట్టి శంకరయ్య మామ మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన మెండె మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం ఆ గ్రామంలోని మృతుడి స్వగృహంలో కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదినకర్మలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు తుమ్మల వీరారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం హాజరై మల్లయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను, బంధువులను పరామర్శించి, సానుభూతి తెలిపారు. వారి వెంట సిపిఎం జిల్లా కమిటి సభ్యులు అవిశెట్టి శంకరయ్య, మల్లం మహేష్, సిపిఎం మండల కమిటి సభ్యులు ఐతరాజు నర్సింహ, గట్టయ్య, కిరణ్ తదితరులు ఉన్నారు.

# బెల్టుషాపులను నిర్వహించకూడదు

## కఠిన చర్యలు తప్పవు

**<u>నార్కట్‌పల్లి, మార్చి 19 ప్రభాతవార్త</u>** మండలంలో ఎక్కడా అక్రమంగా బెల్టు షాపులను నిర్వహించరాదని, నియమాలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలను ఎదుర్కోవలసి ఉంటుందని నార్కట్‌పల్లి ఎస్సై అంతిరెడ్డి హెచ్చరించారు. మంగళవారం విశ్వసనీయ సమాచారం మేరకు అనుమతులు లేకుండ ఆనిర్వహిస్తున్న బెల్టుషాపులపై దాడి చేసి 74.460 లీటర్లను స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున బెల్టు షాపులను నిర్వహించడం చట్టవిరుద్ధమని ఆయన అన్నారు. నియమాలను ఎవరు ఉల్లంఘించినా చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.



# చెక్ పోస్ట్ వద్ద బస్సు తనిఖీ చేసిన ఎస్సై వెంకటేశ్వర్లు

<u>మునుగోడు, మార్చి 19, ప్రభాతవార్త:-</u>



పార్లమెంటు ఎన్నికల సందర్భంగా మండల పరిధిలోని గూడపూర్‌లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద మంగళవారం ఎస్సై చందా వెంకటేశ్వర్లు బస్సును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున 50 వేల రూపాయలకు మించి నగదుతో రవానా చేయకూడదన్నారు. ఓటర్లును మభ్య పెట్టేందుకు వాహనాలలో మధ్యం డబ్బు ఇతర సామాగ్రి తరలిస్తే చర్యలు తప్పవు అని అన్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయమన్నారు. ఆయన వెంట మండల సూపరిడెంటెంట్ విజయ భాస్కర్, పోలీస్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ పట్ల నమ్మకంతోనే బిజెపిలో భారీ చేరికలు

బిజెపిలో భారీగా చేరిన నేతలకు స్వాగతం పలుకుతున్న బూర

*నార్కట్‌పల్లి, మార్చి 19 (ప్రభాతవార్త)*

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశాభివృద్ధికి పూర్తి స్థాయిలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందనే నమ్మకంతోనే దేశ మంతటా ప్రజలు భారీగా బిజెపిలోకి చేరుతున్నారని భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ బిజెపి అభ్యర్థి డా॥బూర నర్సయ్యగౌడ్ అన్నారు. మంగళవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు కొరివి శంకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన సమక్షంలో భారీగా వివిధ పార్టీల నాయకులు బిజెపిలోకి చేరారు. వారికి ఆయన కాషాయ కండువాను కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. నార్కట్‌పల్లి పట్టణ బిఆర్ఎస్ నాయకులు, వార్డు సభ్యులు మేడబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో వద్దెగోని రామలింగం, నోముల రాజు, రాగిరి శివశంకర్, మేడబోయిన శేఖర్, బొల్లెద్దు రామలింగం, నీలం శివరాం, జమాండ్ల నవీన్ రెడ్డి, కంచర్ల నవీన్, చేపూరి రాజు, పానుగుల శివకుమార్ సహా 100 మంది నాయకులు కార్యకర్తలు బిజెపిలోకి చేరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డా॥నాగం వర్షిత్ రెడ్డి, ఉపాధ్యక్షులు



మండల వెంకన్న, నియోజకవర్గ కన్వీనర్ మహిళా నరసింహ, యువ మోర్చా కన్వీనర్ నడింపల్లి శ్రవణ్ కుమార్, సీనియర్ జిల్లా నాయకులు పాల్వాయి భాస్కర్‌రావు, ముంత నర్సింహ్మ,,లింగాల వీరయ్య, మల్లెబోయిన రమేష్, మండల నాయకులు తరాల శ్రీనివాస్, పాలకూరి రమేశ్, ఏర్పుల పరమేశ్, అంతటి రవి తదితరులు పాల్గొన్నారు.

## బహుజనులను మోసం చేసిన ఆరెస్పీ

*రామన్నపేట, మార్చి19 (ప్రభాతవార్త)*



బహుజనులను మోసం చేసిన నయవంచకుడు, మోసగాడు ఆరెస్ ప్రవీణ్‌కుమారని జనంపల్లి బహుజన సమాజ్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు వంగాల నవీన్ మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపాడు. బహునులకు అన్యాయం జరిగితే తననుతాను కాల్చుకుని ఛస్తానని నమ్మబలికి పేదప్రజలకు ఇచ్చిన మాటలను తుంగలో తొక్కి మోసం చేశాడని విమర్శించాడు. ఆరెస్ ప్రవీణ కుమార్ కే.సీ.ఆర్‌ను దొంగా, దొంగా అంటూ దొంగ ప్రక్కనే చేరిన ఫోర్ట్వంటని, బిఎస్పీ అధినేత్రిపై బి.జె.పి నాయకులు ఒత్తిడి చేస్తున్నారని అంటూ తప్పుడు ప్రచారం చేస్తూ తెలంగాణలో బిఎస్పీని కనుమరుగు చేయాలనే కుట్రకు తెరలేపారని స్పష్టం చేశాడు. ప్రవీణ్‌కుమార్ ఎన్ని కుట్రలు చేసినా చూస్తూ ఊరుకోబోమని బిఎస్పీ పార్టీని మారుమూల గ్రామాల నుండి బలోపేతం చేసుకుంటూ వస్తామని, 90శాతం బహుజనులను మోసం చేసిన ఆయనను నాగర్‌కర్నూల్‌లో బహుజనులు రాజకీయంగా బొందపెట్టడం ఖాయమన్నారు.

## ఎర్రజెండాకు వెలుగుల రూపం... మల్లు స్వరాజ్యం-చెరుకు పెద్దులు

*నార్కట్‌పల్లి, మార్చి 19 (ప్రభాతవార్త)*



ఎర్రజెండాకు వెలుగుల రూపం, జీవితమే ఒక విప్లవప్రవాహం, తుపాకీచేతపట్టిన తొలిమహిళా సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యమని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి చెరుకు పెద్దులు పేర్కొన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ మల్లు స్వరాజ్యం వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం మండల కేంద్రంలోని ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి జోహార్లు పలికారు. 1945-46 లో సాయుధ పోరాటంలో దొరల అహంకారంపై తిరుగుబావుటా ఎగరేస్తూ ఉక్కు స్వరాన్ని వినిపించిన విప్లవనారిమణి, నైజాం సర్కారును గడగడలాడించిన ధీరవనిత అని , అక్షరాలు నేర్వకనే అసెంబ్లీలో ఎరుపు సంతకం చేసిన శక్తి మల్లు స్వరాజ్యం అని ఆయన కీర్తించారు. తన ఆటపాటలతో, పోరాటాలతో ప్రజల్ని నిత్యం చైతన్యపరిచిన పోరాటాల దీప్తి, ఆఖరి శ్వాస వరకు పోరాట స్ఫూర్తిని కొనసాగించిన ఆమె పోరాట పాటవాన్ని ముందు తరాలకు అందించడానికి కృషి చేస్తామని అని అన్నారు. నివాళులు అర్పించిన వారిలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయ్యన్న, సిపిఐఎం మండల కమిటి సభ్యులు ఆమనగంటి ఐలయ్య, ఎల్లయ్య, దుర్గయ్య, ఉపేందర్, దుర్గయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## పరిశోధనలకు మానిక కాపీ రైట్

*నార్కట్‌పల్లి, మార్చి 19 (ప్రభాతవార్త)*



విజ్ఞానం శాస్త్రం మరియు టెక్నాలజీతో మానవాళికి ఉపయోగపడే పరిశోధనల ఫలితాలకు మేధోసంపత్తి హక్కులు, కాపీ రైట్స్ ఒక మానిక అని ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రొ॥జిబి రెడ్డి, లీగల్ అండ్ ఐపి కన్సల్టెంట్ సాయి భవాని విద్యార్థులకు వివరించారు. మంగళవారం మహాత్మాగాంధి విశ్వవిద్యాయలం డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ , తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో మేధో సంపత్తి హక్కులు, కాపీ రైట్స్ అంశంపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయి ప్రసంగించారు. కాపీ రైట్ పొందడం ఎలా, ఇతరుల యొక్క పరిశోధనల నుండి ప్రేరణ, వాటి విని యోగానికి ఉన్న హద్దులు, ప్లేగరిజం వంటి అంశాలపై ప్రసంగించారు. కార్యక్రమంలో ఐపిఆర్ సెల్ బాధ్యులు డా॥దోమల రమేశ్, ప్లేస్మెంట్ సెల్ డైరెక్టర్ డా॥వై.ప్రశాంతి తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలి

భువనగిరి మాజీ ఎంపి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్

*చిట్యాల రూరల్, మార్చి 19, (ప్రభాతవార్త):*



ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరు దైవభక్తిని అలవర్చుకోవాలని భువనగిరి మాజీ ఎంపి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో కొలువైన శ్రీశ్రీశ్రీ భూసమేత తిరుమలనాథ స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో మంగళవారం ఆయన పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పురోహితులు స్వామివారి ఆశీర్వచనాలు అందజేశారు. స్వామి వారి కళ్యాణం సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపి నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు భక్తిభావనతో నడుచుకోవాలని భక్తితో ఉంటే మంచి పనులు చేయాలనే ఆలోచనలు వస్తాయని తెలిపారు. తిరుమలనాథ స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరారు. కేంద్రంలో మళ్లీ బిజెపి అధికారంలోకి రావటం, మోదీ మూడోసారి ప్రధాని కావడం లాంచనమేనని పేర్కొన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలందరూ మరొకసారి బిజెపిని ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కూనూరు పొట్లపల్లి చంద్రయ్య, పొట్లపల్లి సుభాష్, వడ్డెపల్లి మురళి, చిలువేరు నర్సింహ్మ, మర్రి హరీష్‌రెడ్డి కాటం సందీప్ బూత్ అధ్యక్షులు మర్రి వెంకటరెడ్డి, మోర ధనుంజయ, తిరుమలేష్, లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం రెండవ వర్ధంతి

*కేతేపల్లి, మార్చి 19, (ప్రభాతవార్త):*



కేతేపల్లి మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం రెండవ వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం ఆయుధాన్ని చేతబట్టి దొరల గడీలను గడగడలాడించినటువంటి వీర వనిత కామ్రేడ్ మల్లు స్వరాజ్యం అని అన్నారు. వారి ఆశ వారి ఆశయ సాధన కోసం వారి పోరాట స్ఫూర్తితో సిపిఐ ఎం పార్టీ ఆధ్వర్యంలో జరిగే ప్రజా పోరాటల్లో ప్రజలంతా కదిలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల నాయకులు చౌగోని నాగయ్య కోదాటి రవితేజ, నాగమల్ల వెంకన్న, జ్యోతి లింగమ్మ, చౌనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరులకు ఘన నివాళులు

*చిట్యాల, మార్చి 19, (ప్రభాతవార్త):*



భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ నార్కట్‌పల్లి పర్యటన వెళుతూ చిట్యాల మున్సిపాలిటీలో కనకదుర్గ దేవాలయం వద్ద అమరవీరుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో చిట్యాల మున్సిపాలిటీ అధ్యక్షులు శ్రీనివాస్, చిట్యాల రూరల్ అధ్యక్షులు పొట్లపల్లి నరసింహ, కో కన్వీనర్ మాదూరి ప్రభాకర్‌రావు, తాటిపాముల శివకృష్ణ రామన్నపేట మండల అధ్యక్షులు వల్లపు దుర్గయ్య, ప్రధాన కార్యదర్శి గంజి గోవర్ధన్, ఈదుగుల మల్లేష్, పాల రవివర్మ, కుక్కల నాగరాజు, రాహుల్, జిట్టా విష్ణు, అశోక్, జయరాపు రామకృష్ణ, కన్నబోయిన మహాలింగం, గుండాల నరేష్, ఖమ్మంపాటి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయ నిర్మాణానికి రూ. 50,116లు విరాళం

**చిట్యాల రూరల్, మార్చి 19, ప్రభాతవార్త:** చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో నిర్మించే శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి ఆ గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు బంగారు రుద్రముఖచారి తన సతీమణి బంగారు అనసూయ స్మారకార్థం రూ. 50,116లు విరాళం మంగళవారం తన క్లినిక్‌లో అయ్యప్ప సేవా సమితి సభ్యులకు అందజేశారు. ఆలయ నిర్మాణానికి దాతలు విరాళాలు అందజేసి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపి వైద్యుడు గంగాపురం సత్యనారాయణ, అయ్యప్ప సేవా సమితి సభ్యులు గరిషె నర్సింహ్మ, దాచేపల్లి రమేష్, దోర్నాల సంజీవ తదితరులు పాల్గొన్నారు.



## నల్లగొండ వార్త



# కుటుంబ పాలనకు స్వస్తి చెప్పాలి





## మోడీతోనే దేశాభివృద్ధి సాధ్యం

### సంక్షేమపథకాలన్నీ కేంద్రానివే - బూర

**నార్కట్‌పల్లి, మార్చి 19 ప్రభాతవార్త :** రాష్ట్రంలో మరియు కేంద్రంలో కుటుంబ పాలనకు ప్రజలు ఇకమీదటనైనా స్వస్తి పలకాలని భువనగిరి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ పార్లమెంటు అభ్యర్థి డా॥బూర నర్సయ్యగౌడ్ అన్నారు.మంగళవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు కొరివి శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.బిఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో కాలం చెల్లిందని, ఆ పార్టీ అసలు పేరు మార్చి అస్తిత్వాన్నేమార్చుకుందని, తెలంగాణ రాష్ట్రంతో పేగు బంధం తెంచుకుని అవినీతి అక్రమాలకు దొరల పాలనకు చిరునామాగా మారినందుకే ప్రజలు బిఆర్ఎస్ కు వీఆర్ఎస్ ఇచ్చారని అన్నారు.అటు ఢిల్లీలో రాహుల్ గాంధీ కుటుంబ పాలనలో దేశ భవిష్యత్తు, ఇటు నల్లగొండలో గత 40-50 సంవత్సరాలనుండి జరుగుతున్న కుటుంబ పాలన కారణంగా జిల్లా కూడా పూర్తిగా వెనుకబడడానికి కుటుంబ వారసత్వ రాజకీయమే ప్రధాన కారణం కాబటి ట ప్రజలు ఈ కుటుంబ పాలనకు స్వస్తి పలకాలని ఆయన పిలుపునిచ్చారు.ఆచరణకు పూర్తిగా సాధ్యం కాని వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను ఏ మేరకు నేరవేర్చిందో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.రైతులకు 2 లక్షల రుణమాఫి, కూలీలకు వేస్తానన్న డబ్బులు, గృలక్ష్మి పథకం అమలు వంటి పథకాలను ఇంకా ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు.దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుంచేందుకు ప్రధాని మోదీ నేతృత్వంలో అమలు చేస్తున్న కార్యక్రమాల చిట్టా చేంతాడంత పొడవైందని ఆయన అన్నారు.రైతుల పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని, కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో భాగంగా రూ.6 వేల పెట్టుబడి సాయం, ఉచిత రేషన్ బియ్యం, ప్రధాన మంత్ర ఇఆవాస్ యోజన పథకం ద్వారా 5 కోట్ల గృహాల వితరణ, అత్యధిక ఎయిమ్స్ నిర్మాణం, కరోనా కష్టకాంలో 220 కోట్ల టీకాలను ఉచితంగా వేయించి ప్రాణాలను కాపాడిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు.జాతీయ రహదారుల నిర్మాణం, రైల్లేస్టేషన్ల ఆధునీకీకరణ, బుల్లెట్ ట్రైన్స్, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ ఐదవ అతిపెద్ద వ్యవస్థగా నిలిచేందుకు ఆయన చేసిన కృషి అనిర్వచనీయమని ఆయన గుర్తుచేశారు.ఆర్టికల 370, సిఏఏ చట్టం వంటి విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకోవడం ఆయనకే సాధ్యమని అన్నారు.100 నూతన విమానాశ్రయాలను నిర్మించి అంతర్జాతీయ స్థాయిలో దేశంలోకి విదేశీయులను ఆకర్షించేందుకు ఆయన చేస్తున్న ప్రయత్నాలను వివరించారు.ప్రజల ఆరోగ్య పరిరక్షణకు 15 కోట్ల మరుగుదొడ్లను నిర్మించి బహిరంగ మల విసర్జన వల్ల కలిగే అనారోగ్యాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించరాని ఆయన అన్నారు.కేంద్ర పథకాలను రాష్ట్ర పథకాలుగా గత ప్రభుత్వాలు ప్రచారం చేసుకున్నాయని ఆయన అరోపించారు.గతంలో పార్లమెంటు సభ్యునిగా నరేంద్రమోదీ నాయకత్వంలో తాను 520 కి.మీ జాతీయ రహదారుల, బబీనగర్ ఎయిమ్స్, ఎంఎంటిఎస్ ట్రైన్, కేంద్రీయ విశ్వవిద్యాలయం, ముద్రలోన్లు, 14,15వ ఫైనాన్స్ కమషన్ ద్వారా పంచాయితీ నిధులు, ఉచిత రేషన్, విషన్ ఇంద్ర ధనుస్సు, స్వచ్ఛభారత్, ఆయుష్మాన్ భారత్ తదితర సంక్షేమ పథకాలను అందించామని మరోమారు అవకాశమిస్తే నరేంద్రమోడీ నాయకత్వంలో జిల్లా అభివద్ధికి పూర్తి కృషి చేస్తానని , ప్రజలకు రాష్ట్రంలో , కేంద్రంలో మోద ప్రభుత్వాన్ని బలపర్చాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డా॥నాగం వర్షిత్ రెడ్డి, ఉపాధ్యక్షులు మండల వెంకన్న, నియోజకవర్గ కన్వీనర్ మహిళా నరసింహా, యువ మోర్చా కన్వీనర్ నడింపల్లి శ్రవణ్ కుమార్, సీనియర్ జిల్లా నాయకులు పాల్వాయి భాస్కర్‌రావు, ముంత నర్సింహ్మా,మేడబోయిన శ్రీనివాస్,లింగాల వీరయ్య, మల్లెబోయిన రమేష్, మండల నాయకులు తరాల శ్రీనివాస్, పాలకూరి రమేశ్, ఏర్పుల పరమేశ్, అంతటి రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిపై కావలర్ మార్చ్



**పెన్‌పహాడ్,19మార్చి,ప్రభాతవార్త:**

కేంద్ర ఎన్నికల కమీషన్ ఉత్తర్వుల మేరకు పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా జిల్లా పోలీస్ సూపరిండెంట్ రాహుల్ హెగ్డే,డిఎస్పీ రవి ఆదేశాల మేరకు మండలంలోని అన్నారం బ్రిడ్జి,నాగులపాటి అన్నారం గ్రామాలలో స్థానిక ఎస్ఐ పెరిక రవీందర్,చివ్వెంల ఎస్ఐ వెంకట్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఎన్నికల నియమాలపై కేంద్ర సిఐఎస్ఎఫ్ బలగాలతో మంగళవారం కారల్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకుని సమాజ శ్రేయస్సుకు పాటు పడాలన్నారు.సోషల్ మీడియాలో, వాట్సప్‌లో ఎటువంటి అవాంచనీయ, ఆరాచక శక్తులకు చోటు లేదని,అలాంటివాటికి పాల్పడితే వారిపై తగిన చర్యలు తీసుకోబడతుందని హెచ్చరించారు.డబ్బు ,మత్తుపానియాలకు దూరంగా ఉండాలని సూచించారు.సైబర్ నేరాలకు పాల్పడినవారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. అనంతరం ఎన్నికల నియమాలపై అవగాహన చైతన్యం కలిగించారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మురళీధర్‌రెడ్డి, 50మంది సిఐఎస్ఎఫ్ జవాన్లు, పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠినచర్యలు - సిఐ చరమందరాజు



**గరిడేపల్లి, మార్చి 19 ప్రభాతవార్త**

ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని ఎవరైన ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హుజుర్‌నగర్ సిఐ చరమందరాజు తెలిపారు. మంగళవారం గరిడేపల్లి పోలీస్‌స్టేషన్‌లోని రికార్డులు పరిశీలించారు. అనంతరం ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు హుజుర్‌నగర్ సర్కిల్ పరిధిలో ఒకటి రాష్ట్ర సరిహద్దు, ఒకటి జిల్లా సరిహద్దు ఉన్నదని తెలిపారు. మఠంపల్లి మండలంలోని మట్టపల్లి వద్ద రాష్ట్ర సరిహద్దు, నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి వద్ద జిల్లా సరిహద్దు ఉన్నట్లు తెలిపారు. మట్టపల్లి సరిహద్దు వద్ద 11 మందితో పోలీస్,రెవిన్యూ, ఎక్సైజ్, పంచాయతీరాజ్, ఐటి తదితర శాఖల అధికారులతో చెక్‌పోస్టును పకడ్బందిగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సర్కిల్ పరిధిలో ఉన్న గరిడేపల్లి, నేరేడుచర్ల, హుజుర్‌నగర్, మఠంపల్లి, మేళ్లచెర్వు,చింతలపాలెం,పాలకీడు మండలాల పరిధిలోని స్టేషన్‌లలో పూర్తిస్థాయిలో సిబ్బంది లేనప్పటికి పూర్తిస్థాయిలో విధులు నిర్వహించేవిధంగా సిబ్బంది పనిచేస్తున్నట్లు తెలిపారు. సర్కిల్ పరిధిలో అక్రమ రవాణాలపై ప్రత్యేక నిఘా పెట్టామని, తద్వారా క్రైం రేటు తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండ రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రధానంగా పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాను నియంత్రించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. దీంతో పాటు గంజాయి అక్రమ రవాణపై ఫోకస్ పెట్టినట్లు తెలిపారు. అనంతరం రికార్డులను పరిశీలించి పెండింగ్ కేసులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో గరిడేపల్లి ఎస్ఐ ఈట సైదులు, స్టేషన్ రైటర్ లింగయ్య పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల నేపధ్యంలో తనఖీలను క్షుణ్ణంగా చేపట్టాలి

### నగదు స్వాదీనం చేసుకుంటే తక్షణమే గ్రీవెన్స్ కమిటికి తెలపాలి

### అనుమానం ఉన్నచోట వీడియోగ్రఫీ ఏర్పాటు చేయాలి

### జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన



**నల్గొండ, ప్రభాతవార్త ప్రతినిధి:** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన ఎఫ్ఎస్టి,ఎస్ఎస్టి బృందాలు తనిఖీలను క్షుణ్ణంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన అన్నారు.మంగళవారం ఉదయాదిత్య భవన్‌లో ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి బృందాలకుద్దేశించి నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎఫ్ఎస్టి బృందాలు ఒకే చోట ఉండకుండా క్షేత్రస్ధాయిలో ఒక చోట నుండి మరోచోటికి వెళ్తూ తనిఖీలు నిర్వహించాలని,ముఖ్యంగా వాహనాల తనిఖీలలో భాగంగా అనుమతులు తీసుకున్నది,లేనిది అదే విధంగా ర్యాలీల అనుమతులు,ఇతర అనుమతులను పరిశీలించాలని వాహనాల తనిఖీలో భాగంగా క్షుణంగా తనిఖీలు చేయాలని చెప్పారు.ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు ఎఫ్ఎస్టి,ఎస్ఎస్టి బృందాల పైన ఎక్కువగా ఆధారపడి ఉంటుందని అన్నారు. అందువల్ల ఎఫ్ఎస్టి,ఎస్ఎస్టి బృందాలపైన ఎక్కువగా ఆధారపడి ఉంటుందని అన్నారు.అందువల్ల ఎఫ్ఎస్టి,ఎస్ఎస్టి బృందాలపైన ఎక్కువగా ఆధారపడి ఉంటుందని అన్నారు.అందువల్ల ఎఫ్ఎస్టి,ఎస్ఎస్టి బృందాలు తనిఖీలను జాగ్రత్తగా వహించాలని పునరుద్ఘాటించారు.ఎక్కడైనా నగదు స్వాదీనం చేసుకున్నప్పుడు సంబంధిత పోలింగ్ స్టేషన్‌లో సిసిటివి కెమెరా నియంత్రణలో ఉంచాలని,నగదు స్వాదీనం చేసుకున్న విషయాన్ని తక్షణమే జిల్లాస్తాయి గ్రీవెన్స్ కమిటికి తెలియజేయాలని తెలిపారు. బృందాలు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో భాగంగా చేయవలసిన పనులు చేయకూడని వాటిని క్షుణ్ణంగా అధ్యాయనం చేయాలని, ఎలాంటి సందేహాలు లేకుండా విధులు నిర్వహించాలని చెప్పారు. జిల్లా ఎస్పీ చందనా దీప్తి మాట్లాడుతూ అనుమానం వచ్చిన చోట ఎస్ఎస్టి బృందాలు మొత్తం సంఘటనను వీడియోగ్రఫీ చేయాలన్నారు.బృందాలు నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వహించాలన్నారు.ఎన్నికల విధులకు నియమించబడిన అన్ని బృందాలు చెక్‌పోస్టులలో అందుబాటులో ఉండాలని తెలిపారు. ఒక్కోసారి ఎఫ్ఎస్టి నివేదిక ఆధారంగానే ఎఫ్ఐఆర్ బుక్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచందర్, డిఆర్ఓ డి.రాజ్యలక్ష్మి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, ఏఆర్వోలు, ఎఫ్ఎస్టి,ఎస్ఎస్టి బృందాలు పాల్గొన్నారు.



# శ్రీ మహావిష్ణువు అలంకారంలో దర్శనమిచ్చిన యాదగిరీషుడు

## ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు


















**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టపై వెలసిన స్వయంభు శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో ఈనెల 11వ తేదీ నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభోవంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో స్వామివారు మంగళవారం శ్రీ మహావిష్ణువు అలంకారంలో దర్శనమిచ్చారు. శ్రీ మహావిష్ణువు అలంకారంలో ఉన్న స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. ఉదయనే అర్చక స్వాములు శ్రీ స్వామివారి ఆలయంలో నిత్యఆరాధనల అనంతరం ఉదయం శ్రీ స్వామివారిని శ్రీ మహావిష్ణువు అలంకారం గావించి, గరుడ వాహన సేవలో అలంకారించారు. అదేవిధంగా సాయంకాలం శ్రీ స్వామివారి అంతరాలయంలో నిత్యఆరాధనల అనంతరం చతుస్థానార్చలు, మండపరాధనలు, మూలమన్త్రజపములు, ద్వారతోరణ పూజలు, దివ్య ప్రబంధపారాయణాదులు, మహామంత్ర పుష్పపఠనములు, పురాణ ఇతిహాస విజ్ఞాపనలు నిర్వహించారు. అనంతరం దివ్యవిమాన రధోత్సవ వేడుకలు శ్రీ పాంచరాత్రాగమ శాస్త్రానుసారముగా నిర్వహించారు. రధాంగహోమము, రధబలి నిర్వహించారు. శ్రీ స్వామివారి ఉత్సవమూర్తుల అలంకార సేవ రధముపై వేంచేపు చేసి భఖ్తుల దర్శనార్ధము ఆలయ మాడవీధులలో అంగరంగ వైభవంగా ఆలయ ప్రధానార్చుకులు, ఉప ప్రధనార్చకులు, అర్చక బృందం, వేదపండితులు, పారాయణీకులు రధోత్సవ వేడుక నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నరసింహామూర్తి, కార్యనిర్వహణాధికారి ఎ.భాస్కర్‌రావు, ఉప కార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. దేవస్థానం ఆవరణలో వివిధ కళాకారులు చేసిన సాంస్కృతి నృత్యాలు చూపరులను మాంత్ర ముగ్ధులను చేసాయి.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలల్లోకి తీసుకెళ్లాలి

త్రిపురారం,19మార్చి,ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం కల్పించాలని బిజెపి సాగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంకణాల నివేదిత రెడ్డి అన్నారు. మంగళవారం మండల పార్టీ కన్వీనర్ కటికం మల్లిఖార్జున్ ఆధ్వర్యంలో లాభార్థి అభియాన్ సంపర్క్ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంతో అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను బూత్‌స్థాయి నాయ కులు, కార్యకర్తలు గడపగడపకు వెళ్లి వివరించాలన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో నల్లగొండ పార్టీ లోక్‌సభ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని గెలిపించేలా పని చేయాలన్నారు. అనంతరం పార్టీలో చేరిన సిద్ధాంతి కృష్ణ, కర్ర జానకిరాంరెడ్డి, ఆర్‌ఎస్‌ఎస్ సైదులు, బొల్లం సైదులు, పాల్గోతు రాజేష్,



ధనావత్ సంపత్‌లకు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పేందోటి శిరీష, హరీష్, నరసింహా, భిక్ష పతి, సోవ య్య, శ్రీ నివా , ఉ న్నా రు.

# ప్రజలు తమ అరోగ్యం పట్ల అవగాహన కలిగియుండాలి

## -ప్రోగ్రామ్ అఫీసర్ నర్సింగ్ కోటయ్య

మిర్యాలగూడ, మార్చి 19 ప్రభాతవార్త

కెఎన్‌ఎం డిగ్రీకళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు శీతాకాల ప్రత్యేక శిబిరంలో భాగంగా ఐదవ రోజైన మంగళవారం మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లిలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బిక్షమయ్య అధ్యక్షతన ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పిస్తూ నినాదాలు చేస్తూ ప్రజలను చైతన్యపరచడానికి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. నేషనల్ హెల్త్ స్కీమ్ వైద్య బృందం, జ్యోతిబ్లడ్‌బ్యాంక్ అధ్వర్యంలో 70మందికి వైద్య, రక్త పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ అఫీసర్ నర్సింగ్ కోటయ్య మాట్లాడుతూ ప్రజలు తమ అరోగ్య పట్ల అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరికి తమ బ్లడ్‌గ్రూప్ తెలవాలన్నారు. అపద సమయంలో తమ బ్లడ్‌గ్రూప్ తెలిసినా, ఇతర బ్లడ్ గ్రూప్ తెలిసినా అదవలో ఉండి రక్తం అవసరమైన వారికి రక్తదానం చేయవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ




కార్యదర్శి విజయ్‌కుమార్, డాక్టర్ టి.రవి, జ్యోతి, బ్లడ్‌బ్యాంక్ టెక్నిషియన్‌లు ఎం.సైదులు, ఎస్‌కె జాఫర్, ఫార్మసిస్ట్ శైలజ, ఏఎన్‌ఎం అంజమ్మ, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ శాఖ ఫైనాన్స్ చైర్మన్‌ను సన్మానించిన నాయకులు

తుర్కపల్లి ప్రభాతవార్త:



రాష్ట్ర ఓబీసీ సెల్ అధ్యక్షుడు నూతి శ్రీకాంత్ గౌడ్, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ఫైనాన్స్ చైర్మన్‌గా నియమించబడిన సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఓబీసీ జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ ఓబీసీ సెల్ మండలాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు కలిసి శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పవన్ రాజ్, తుర్కపల్లి మండల ఓబీసీ అధ్యక్షుడు మారగొని వెంకటేష్ గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి మారగోని ప్రవీణ్, మండల ఉపాధ్యక్షుడు గుండెబోయిన ఐలేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు గుర్రాల కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మండల పార్టీ అధ్యక్షునిగా బానోతు శత్రు నాయక్ నియామకం

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండల బీజేపీ పార్టీ అధ్యక్షునిగా రాంపూర్ తండాకు చెందిన బానోతు శత్రు నాయక్‌ను నియమించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు బానోతు శత్రు నాయక్ మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. చిన్న చలమయ్య, నాయకులు పాల్గొన్నారు.




# 40 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

మిర్యాలగూడ, మార్చి 19 ప్రభాతవార్త



అక్రమంగా నిల్వ చేసిన 40 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని మంగళవారం మిర్యాలగూడ రూరల్ పోలీసులు సీజ్ చేశారు. వివరాలు పరిశీలిస్తే.. మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం శివారులో పెద్ద ఎత్తున బియ్యం నిల్వ చేసి శుద్ధి చేస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. హుటాహుటిన అక్కడికి చేరుకున్న పోలీసులు నిల్వ చేసిన 40 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం గుర్తించి కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

మిర్యాలగూడ, మార్చి 19 ప్రభాతవార్త



గుర్తు తెలియని వాహనం ఢీకొని దామరచర్ల మండలం బిక్యతండాకు చెందిన భూక్యా నాగునాయక్(22) అనే యువకుడు సోమవారం రాత్రి మృతి చెందాడు. మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం..దామరచర్ల మండలం లావ ురి బిక్యతండాకు చెందిన నాగున ాయక్ డెకరేషన్ పనులు చేస్తుంటాడు. సోమవారం మిర్యాల గూడలో ఫంక్షన్‌కు డెకరేషన్ చేసిన నాగు తమ మిత్రుడు దావీదుతో కలిసి ద్విచక్రవాహనంపై దామరచర్ల వెళ్తుండగా, మిర్యాలగూడ మండలంలోని కిష్టాపురం గ్రామ సమీపంలో గుర్తు తెలియని వాహనం వారి ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. ఘటనలో నాగు అక్కడికక్కడే మృతి చెందగా దావీదుకు స్వల్ప గాయాలయ్యాయి. మృతుని భావ సైదులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ పేర్కొన్నారు. చేతికి అందివచ్చిన ఒక్కగానొక్క కొడుకు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు రోధిస్తున్న తీరు గ్రామస్తులను కంటితడి పెట్టించింది.




# ఎలక్షన్లకు సన్నదం కావాలి: అర్డీఓ


మిర్యాలగూడ, మార్చి 19 ప్రభాతవార్త



మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని నోడల్ అధికారులంతా ఎలక్షన్లకు సన్నద్ధం కావాలని మిర్యాలగూడ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస్‌రావు కోరారు. మంగళవారం మిర్యాలగూడ అర్డీఓ కార్యాలయంలో నోడల్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ సంబంధిత విభాగాల అధికారులు ఎన్నికల కమిటి నిబంధనలు అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు, తహశీల్దార్ హరిబాబు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వరాజ్యం స్ఫూర్తి కొనసాగించాలి

మిర్యాలగూడ, మార్చి 19 ప్రభాతవార్త



భవిష్యత్తు ప్రజా ఉద్యమాలకు మల్లు స్వరాజ్యం స్ఫూర్తిగా నిలిచారని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు నారి ఐలయ్య, డబ్బీకార్ మల్లేష్‌లు అన్నారు. మంగళవారం కామ్రేడ్ మల్లు స్వరాజ్యం రెండో వర్థంతిని పురస్కరించుకొని మిర్యాలగూడ సిపిఎం కార్యాలయంలో అమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వీరేపల్లి వెంకటేశ్వర్లు, మల్లు గౌతమ్‌రెడ్డి, రవినాయక్, మంగారెడ్డి, వరలక్ష్మి, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఔట్‌సోర్సింగ్ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

## -మహిళా అధ్యక్షురాలుగా కోడిరెక్క శైలజ

మిర్యాలగూడ, మార్చి 19 ప్రభాతవార్త



తెలంగాణ పంచాయతీ సెక్రటరీ ఫెడరేషన్ నూతన జిల్లా కమిటిని మంగళవారం ఎన్నుకోగా జిల్లా మహిళా అధ్యక్షురాలిగా బాదలాపురం పంచాయతీ సెక్రటరీగా పనిచేస్తున్న కోడిరెక్క శైలజను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఔట్‌సోర్సింగ్ ప్రాతిపది కన నియామకమైన పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం రెగ్యులర్ చేయాలనిని కోరారు. ప్రొబేషనరీ కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించాలని, ఓపిఎస్ వ్యవస్థ రద్దు చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శుల వ్యవస్థని రెండు గ్రేడ్లుగా విభజించి ప్రభుత్వం ప్రకటించిన పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించిన అన్ని అంశాలను అమలు చేయాలన్నారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్యదర్శులకు, నూతన కమిటి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులకు, ఉపాధ్యక్షలకు కృతజ్ఞతలు తెలిపారు.

# మాట ఇస్తే తప్పనితనం,నిత్యం ప్రజలతోనే

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నూతనకల్,19మార్చి,(ప్రభాతవార్త):

ఎక్కడైనా ఎవరైనా సమస్యల్లో ఉంటే కులమతాలకు అతీతంగా వెంటనే సాయం చేసే గుణమున్న వ్యక్తి ఆర్అండ్‌బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.తాజాగా సూర్యాపేట జిల్లాలోని ఓ కుటుంబానికి ఆర్థిక సహాయం అదించారు కోమటిరెడ్డి. సూర్యాటపేట జిల్లాలోని తిరుమలగిరి మండలానికి చెందిన పాలకుర్తి వెంకన్న గౌడ్ తన వృత్తిలో భాగంగా ఈ నెల 17న తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడి మృతి చెందాడు.అతనికి భార్య,ఒక కూతురు ఉన్నారు.మృతుడికి ఎటువంటి ఆర్థికంగా ఆధారం లేదు,కుల వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాడు.ప్రమాదవశాత్తు అతడు మృతి చెందడంతో వారి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులతో జీవనం కష్టంగా మారింది.ఈ తరుణంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆ కుటుంబాన్ని ఆదుకోవడానికి ఆర్థిక సహాయంగా లక్ష రూపాయలను మంగళవారం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలకుర్తి



రాజయ్య, తుంగతుర్తి మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, తిరుమలగిరి వర్కింగ్ ప్రెసిడెంట్ ధరవత జమ్మిలాల్ నాయక్‌లచే అందజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షులు పేరాల వీరేష్, గుండెపురి గ్రామ బొద్దు బాలకృష్ణ, తిరుమలగిరి మండల యూత్ అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులు బలిక రమేష్, సేవాదళ్ అధ్యక్షులు కోనేటి మహేష్, కొమ్ము సోమన్న,పరశరం ,పి.శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలు అందరి బాధ్యత

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదగిరిగుట్ట మండలం చోల్లేరు గ్రామంలో అజీవా రైతు ఉత్పత్తిదారుల మహిళా సంఘ సభ్యులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త ప్రొఫెసర్ మధుబాబు, వారి బృందం నాబార్డు తెలంగాణ వారు సౌజన్యంతో 10 రైతు ఉత్పత్తిదారుల సంఘాల్లోని 500 మంది రైతులకు మేలైన యాజమాన్య పద్ధతులు, భూసార పరీక్షల ఆవశ్యకత, భూసార సంరక్షణ, రైతు ఉత్పత్తిదారుల సంఘాలను మార్కెట్‌లో అనుసంధానం వంటి అనేక అంశాల్లో శిక్షన ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా అజీవ రైతు ఉత్పత్తిదారుల సంఘానికి శిక్షణా కార్యక్రమంలో అనేక అంశాలపై శిక్షణ ఇచ్చారు. అంతే కాకుండా రైతు మహిళలకు భూసార పరీక్షలు చేయు విధానాన్ని యంత్రం ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ మధుబాబు, సంఘాల బలోపేతం, వ్యవసాయ మెలుకువలు, పెట్టుబడి తగ్గించి అధికా లాభాలు రావడానికి కావలసిన యాజమాన్య పద్ధతులు వివరించారు. ఈ సందర్భంగా కేవలం 40 నిమిషాల సమయంలోనే ప్రధాన పోషకాలతో పాటు 11 సూక్ష్మ ధాతుకుల లభ్యతను పరీక్షించే భూసార యంత్రాన్ని నాబార్డు జిల్లా అభివృద్ధి అధికారి వినయ్ కుమార్ ఆవిష్కరించి ఆజీవా ఎఫ్‌పిఒకు అందజేశారు. ఈ సందర్భంగా వినయ్‌కుమార్



మాట్లాడుతూ.. సంఘాల అభివృద్ధికి నాబార్డ్ అనేక కేయక్రమాలు అమలు చేస్తుందని తెలియజేశారు. ఇందులో పాలవుత్పత్తి, పాల ఉత్పత్తుల తయారీకి కావలసిన కార్యక్రమాలు రూపొందించామన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతు ముంగిటకు వచ్చి అమలు చేసే ఈ కార్యక్రమాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఐఆర్ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ మంగళ్దీప్ టూటీ వివిధ వరీ రకాలు, వాటి విశిషతలు, పంటల అధిక దిగుబడికి మెళుకువలు మొదలైన అంశాలను వివరించారు. కూరగాయల సాగులో మెళుకువలు, రకాలు, యాజమాన్య పద్ధతులపై డాక్టర్ చైతన్య వివరించారు. రైతు మహిళా సభ్యుల సందేహాలకు సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమం పీస్ సంస్థ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ నిమ్మయ్య, అజీవ డైరెక్టర్లు అరుణ, స్వరూప, మౌనిక, అనురాధ, 60 మంది మహిళా రైతులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వంలో ఆర్టిఐ చట్టం నిర్వీర్యం, వర్రె వెంకటేశ్వర్లు

ఆలేరు ప్రభాతవార్త:

గత ప్రభుత్వంలో ఆర్టిఐ చట్టం నిర్వీర్యం అయ్యిందని, దాని ప్రక్షాళనకకు కట్టుబడి మా ప్రభుత్వం పని చేస్తుందని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన సమాచార కమీషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. ఆలేరు పట్టణంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న కే.వీ.ఆర్ ఫంక్షన్ హాల్‌లో సమాచార హక్కు వికాస సమితి రాష్ట్ర కార్యదర్శి, ప్రేమ సేవా సదనం డైరెక్టర్ హమమ్మద్ ఖుర్షీద్ పాషా అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి జీవోను అందరికీ ఆన్లైన్ విధానంలో అందుబాటులో ఉండేలా, ఆన్లైన్ విధానంలో ఆర్టిఐ దరఖాస్తుల స్వీకరిస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని ఆయన అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి లోక్ సభ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన అన్నారు. సమాచార హక్కు చట్టం రాజకీయ నాయకులు కూడా భాగస్వామ్యం కావాలని, ఆ దిశగా ప్రభుత్వాలు



చొరవ చూపాలన్నారు. కొందరు కేంద్రంలో ఇండియా కూటమిని ఓడించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. దీనిని మేధావి వర్గం ఆలోచన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సమాచార వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎర్రమాధ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కోడ్ ఫ్లెక్సీలు తొలగింపు

మోటకొండూర్ ప్రభాతవార్త:

మోటకొండూర్ పార్లమెంట్ ఎన్నికల కోడ్ నేపధ్యంలో మోటకొండూర్ మండల కేంద్రంలోని ప్రధాన రహదారుల్లో గ్రామంలో ఫ్లెక్సీలు వాల్ పోస్టర్లను గ్రామపంచాయతీ సిబ్బంది తొలగించేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే ఎన్నికల కోడ్ ఎవరైనా ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల అధికారులు తెలిపారు. రాజకీయ పార్టీ నేతలు సహకరించాలని కోరారు.



## గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా భూక్యా గణేష్

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం పుట్టగూడెం గ్రామానికి చెందిన భూక్య గణేష్ బీజేపీ పార్టీ అనుబంధమైన గిరిజన జిల్లా మోర్చా ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. మంగళవారం జిల్లా అధ్యక్షులు అజ్మీరా కిషన్ నియామక పత్రం అందజేసి అభినందించారు.ఆయన మాట్లాడుతూ.. నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు చెప్పారు. గిరిజనుల సంక్షేమం పార్టీ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానని గణేష్ చెప్పారు.






## ఎమ్మార్పిఎస్ టిఎస్ జిల్లా అధ్యక్షునిగా చిన్నపంగి నాగరాజు

పెన్‌పహాడ్,19మార్చి,ప్రభాతవార్త:



ఎమ్మార్పిఎస్ తెలంగాణ సూర్యాపేట నియోజకవర్గ యువసేన అధ్యక్షులుగా చిన్నపంగి నాగరాజు మాదిగ ఎంపికయ్యారు.మంగళవారం ఎమ్మార్పిఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశాల మేరకు యువసేన రాష్ట్ర కోఆర్డినేటర్ మంచాల యాదగిరి ఉత్తర్వుల ప్రకారం సూర్యాపేట నియోజకవర్గ యువసేన అధ్యక్షులుగా చిన్నపంగి నాగరాజు మాదిగను నియమిస్తున్నట్లు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతా బాబు మాదిగ ,జిల్లా అధ్యక్షులు పల్లేటి లక్ష్మణ్ మాదిగలు నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేడి పాపయ్య మాదిగ నాయకత్వాన్ని బలోపేతం చేసి ఎబిసిడి వర్గీకరణ సాధించేవరకు నియోజకవర్గంలో ఉన్న యువతను ఉద్యమంలో భాగస్వాములు అవుతామని పేర్కొన్నారు. మాదిగల విద్య,ఉద్యోగ,రాజకీయ,ఆర్థిక సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ పోరాడాలని పిలుపునిచ్చారు.నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు పల్లేటి లక్ష్మణ్ మాదిగ,జిల్లా ప్రధాన కార్యదర్శి గూడపురి ఉపేందర్‌మాదిగలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుకు జానయ్య మాదిగ,దుబ్బ రమేష్ మాదిగ, వంగాల వెంకన్న, రావూరి విజయభాస్కర్, బాణాల అబ్రహం, ఎమ్మెస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మామిడి కృష్ణ,ఒగ్గు వినోద్,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు మార్గం రామచంద్రయ్య మృతి

నూతనకల్,19మార్చి,ప్రభాతవార్త:



మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు మార్గం రామచంద్రయ్య అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు.తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డిలు రామచంద్రయ్య మృతదేహంపై పార్టీ జెండాను కప్పి పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.సంతాపం తెలిపినవారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు కట్ట మల్లారెడ్డి, దరిపెల్లి వీరన్న, మండల నాయకులు మద్ది లింగయ్యగౌడ్,ఉప్పుల పాపయ్య,మాజీ ఎంపిపి గోరుగంటి మోహన్‌రావు, మాజీ ఎంపిపి నూకబత్తిని జానయ్య, వీరబోయిన లింగయ్యయాదవ్,బోల్లెద్దు నాగయ్య, తదితరులు ఉన్నారు.

## తుర్కపల్లి మండల నూతన బీజేపీ అధ్యక్షుని సన్మానించిన నాయకులు

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం బీజేపీ నూతన అధ్యక్షుడు బానోత శత్రు నాయక్‌ను తుర్కపల్లి మండల నాయకులు మంగళవారం సన్మానించారు. ఈ కార్య క్రమం లో అడ్వకేట్ పడాల శ్రీనివాస్, జక్కుల వెంకటేష్ యాదవ్, కానుగంటి భాస్కర్ యాదవ్, బూత్ అధ్యక్షుడు తాట కొండ నరసింహులు,నరేందర్ నాయక్, రాము నాయక్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## శ్రీ రామకృష్ణ సాయి మందిరం బృందం భజనతో ముగిసిన ఉత్సవాలు

### తిరుమల స్వామివారిని దర్శించుకున్న అనుభూతిని కలిగిందన్న భక్తజనం

రాజాపేట (ప్రభాతవార్త):





రాజాపేట మండలం రేణిగుంట గ్రామ రెవెన్యూ పరిధిలో ఆలయ ట్రస్ట్ సభ్యులు ఆధ్వర్యంలో ఆరు రోజులుగా కొనసాగిన సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ, శ్రీ స్వామివారి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలు ఆరు రోజులపాటు అత్యంత, భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించగా సోమవారం రాత్రి రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరం భజన బృందంచే నిర్వహించిన భజనతో ముగిసాయి. ఈనెల 12వ తేదీ నుండి 18వ తేదీ వరకు కార్యక్రమాలు జరగగా వేలాదిమంది భక్తులు వివిధ ప్రాంతాల నుండి హాజరయ్యారు. చివరి రోజు శ్రీ స్వామివారి కళ్యాణోత్సవంలో 81 జంటలు పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రధాన అర్చక స్వాములు వేణుగోపాల దీక్షులు, చెన్నైకి చెందిన డాక్టర్ ఎం.ముత్తు బట్టర్, తిరుపతి ప్రఖ్యాత ఆగమశాస్త్ర విశ్లేషకులు శ్రీనివాస దీక్షితులు, చిన్న తాతపూడి వాస్తవ్యులు బిక్కవోలు కేశవాచార్యులు, గౌతమ్ కృష్ణ, ఆలయ మార్గదర్శకులు, సిద్ధిపేట బ్రహ్మభట్ల శ్రీనాథ శర్మ సిద్ధాంతిల పర్యవేక్షణలు, వేదమంత్రోచ్ఛారణల మధ్య ఈ విశేష తంతులు కొనసాగాయి. ఈ సందర్భంగా వివిధ జిల్లాలోని వేలాది మంది భక్తజనులు శ్రీ స్వామివారి నామస్మరణతో జయ జయ ద్వారాలు చేయగా మహోత్సవ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా, సాంప్రదాయ బద్ధంగా, అత్యంత భక్తిశ్రద్ధలతో శోభయమానంగా జరిగాయి. రేణిగుంట రాజాపేట గ్రామాలకు అనుసంధానంగా ఆధ్యాత్మిక కేంద్రంగా కొలువై ఉండడం పట్ల ఉత్సవాల ముగింపు సందర్భంగా ప్రముఖ వ్యాపారవేత్త, వితరణ శీలు మార్త జగదీశ్వర్ గుప్తా, ప్రత్యేక భక్తి గీతాన్ని రచించి, స్వరపరచి పాడి వినిపించగా భక్తజనులు చప్పట్లతో అభినందనలు తెలిపారు. ఆలయ ట్రస్ట్ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. ఉత్సవాల ముగింపు రోజు సోమవారం అర్ధరాత్రి వరకు రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరం భక్తజనులు శ్రీ స్వామివారిని దర్శించుకుని ఆలయ ముఖమండపంలో భజన కీర్తనలు ఆలపించారు. ఆలయ ట్రస్ట్ సభ్యులు కృతజ్ఞతలు చెప్పారు. ఆలయ ట్రస్టీ సభ్యులు కూర కళ్యాణి బద్రీనాథ్, కుంభాల శోభారాణి ఎల్లారెడ్డి, సూది రెడ్డి, కళావతి నాగిరెడ్డి, గొట్టం మంజుల రాఘవేంద్ర, సమ్మెట వెంకట రాజేశ్వరి, శ్రీనివాసరావు, ఇతర భక్తులు పాల్గొన్నారు. విజయవంతం చేసి పాల్గొన్న భక్తజనులందరికీ కృతజ్ఞతలు చెప్పారు.




## వీధి కుక్కల స్వైరవిహారం బాలునికి తీవ్ర గాయాలు

వలిగొండ (ప్రభాతవార్త):



వీధి కుక్కల దాడిలో బాలునికి తీవ్ర గాయాలై చికిత్స పొందుతున్న సంఘటన మంగళవారం పట్టణంలోని మల్లెపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. పూర్తి వివరాలు వలిగొండ పట్టణంలో పాటు పరిసర ప్రాంత వీధుల్లో వీధి కుక్కలు ఎక్కువగా గుంపులు గుంపులుగా సంచరిస్తూ చిన్నపిల్లలపై, కోళ్ళు, గొర్రెలు, మేకలపై దాడులు చేస్తున్నాయి. మల్లెపల్లిలో మల్ల మల్లికార్జున్ సాయంత్రం ఇంటి ముందు ఆడు కుంటుండగా ఒక్కసారిగా వీధి కుక్కలు అతనిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. బాలుని స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. స్థానిక అధికారులు జిల్లా స్థాయి ఉన్నతాధికారులు చొరవ తీసుకొని వీధి కుక్కల బారి నుండి ప్రజలను, మూగజీవాలను కాపాడాలని కోరుచున్నారు.

## నూతన పాలకవర్గంకు ఘనంగా సన్మానం

ఆలేరు (ప్రభాతవార్త):



ఆలేరు మండల కంద్రంలో ఇటీవల నూతన ఆలేరు కురుమ సంఘం అధ్యక్షుడు కార్యదర్శులు, ఏకగ్రీవంగా ఎన్నికవ్వడంతో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య యాదగిరిగుట్ట తన నివాసంలో మంగళవారం పాలకవర్గంను ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు కురుమ సంఘం అధ్యక్షులు బండ పర్వతాలు, ప్రధాన కార్యదర్శి జుకంటి రమేష్, ఆలేరు కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గిడి శ్రీశైలం, పెరపు రాములు, పిక్క శ్రీనివాస్, కుళ్ళ నర్సింహులు, బండి నాగయ్య, కొన్నె మల్లేష్, పెరపు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# పశువుల్లో వచ్చే గర్భ కోశ వ్యాధులను నివారించాలి

తుర్కపల్లి (ప్రభాతవార్త):

పశువుల్లో వచ్చే గర్భకోశ వ్యాధులు, సీజనల్‌లో వచ్చే వ్యాధులను గుర్తించి నివారించాలని పశుసంవర్ధక శాఖ, జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ సదానందం అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ, నోవార్టిస్ అగ్రో ఫెడరేషన్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పశువుల్లో సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు, నివారణ చర్యలు తీసుకోవాలని అన్నారు. గాలికుంటు వ్యాధి టీకాల ప్రాముఖ్యతను వివరించారు. ఉచిత పశు వైద్య శిబిరంలో 27 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు, 224 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ కె.శ్రీనివాసరావు, డాక్టర్ ఎల్.జనార్దన్, పశువైద్య సిబ్బంది



ఎన్.రాఘవేందర్, ఎండి.శంషొద్దీన్, పెండెం ప్రవీణ్, కే.ప్రవీణ్, నోవారీస్ సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ గజేంద్ర, సీనియర్ ఇంజనీర్ సెంథిల్ కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రేణిగుంటలో పోషణ పక్వాడ కార్యక్రమం

రాజాపేట (ప్రభాతవార్త):

పోషణ్ పక్వాడలో భాగంగా మంగళవారం రాజాపేట మండలంలోని రేణిగుంట గ్రామంలో అంగన్వాడీ కేంద్రం-2లో ఐసిడిఎస్ సూపర్వైజర్ రమణ అధ్యక్షతన తల్లుల సమావేశం జరిగింది. వారికి పోషకాహారం, చిరుధాన్యాల డిస్ప్లే ద్వారా వారికి న్యూట్రిషన్‌పై అవగాహన కల్పించారు. పంచాయతీ సెక్రెటరీ బీర్రు పవన్ ఐసిడిఎస్ సేవలను ప్రతి ఒక్క లబ్ధిదారులు వినియోగించుకోవాలని ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకుని రావాలని, ప్రతి ఒక్కరూ పూర్తి ఆరోగ్యంగా ఉంటేనే గ్రామం కూడా అభివృద్ధి పథంలో ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు దేవిక, జ్యోతి, ఆశా కార్యకర్తలు కరుణ, విజయ, తల్లులు బొద్దుల మౌనిక, కిశోర బాలికలు పాల్గొన్నారు. అనంతరం ఎంపీటీసీ, పంచాయతీ సెక్రెటరీ,



సూపర్వైజర్ రమణ తల్లులకు పిల్లలకు వండిన భోజనాన్ని పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.

## బీజేపీ మాజీ అధ్యక్షుడు బాల్‌రెడ్డికి మాతృ వియోగం

రాజాపేట (ప్రభాతవార్త):



రాజాపేట మండల బీజేపీ మాజీ అధ్యక్షులు కాయితి బాల్ రెడ్డికి మాతృ వియోగం చెందగా మంగళవారం ఆయన స్వగ్రామమైన జాల గ్రామంలో పరామర్శించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కారవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్, ఆలేరు అసెంబ్లీ కన్వీనర్ చిరిగే శ్రీను, మండల అధ్యక్షుడు దాచేపల్లి రాజు, ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి శ్రీను నాయక్, సీనియర్ నాయకులు కానుగంటి శ్రీనివాస్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు బూరుగు రాణి, నెమిలా మాజీ సర్పంచ్ మమత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు హర్షనీయం

### అనంతుల తిరుమల్ రెడ్డి

మోటకొండూర్ (ప్రభాతవార్త):

మోటకొండూర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు హర్షనీయమని మోటకొండూర్ రెడ్డి సంఘం అధ్యక్షులు అనంతుల తిరుమలరెడ్డి, మాజీ జెడ్పిటిసి ఫ్లోర్ లీడర్ కొంతం మోహన్ రెడ్డి అన్నారు. మోటకొండూర్ మండల కేంద్రంలోని రెడ్డి సంఘం ఆధ్వర్యంలో వారికి కృతజ్ఞతలు తెలుపుతూ మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనంతుల ఎల్లారెడ్డి, బొబ్బల సిద్దారెడ్డి, ఉపాధ్యక్షులు పైళ్ల బంగారు రెడ్డి, అన్నారం మల్లారెడ్డి, అనంతుల మోహన్ రెడ్డి, పన్నాల నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి బొబ్బల లక్ష్మారెడ్డి, కోశాధికారి బొబ్బల చంద్రారెడ్డి, డైరెక్టర్లు గంజి పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీఆంజనేయస్వామివారికి పంచామృత అభిషేకాలు

*హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 19 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసిఉన్న శ్రీఆదివరాహ లక్ష్మివేణుగోపాలస్వామివారి దేవాలయంలో క్షేత్రపాలకుడు శ్రీఆంజనేయస్వామివా రికి పంచామృత అభిషేకములు మంగళవారం ఘనంగా నిర్వహించినట్లు ఆలయ ఈవో ఎంపి.లక్ష్మణరావు తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారికి 108 తమల పాకులచే ఆకుపూజ, గంధసింధూరం, పానకం, వడపప్పు, నారికేళం, పులిహోర, పూలదండలతో అలంకరించి ఘనంగా పూజలు నిర్వహించారు. స్వామివారి పూ జా కార్యక్రమానికి సహకరించిన కొత్త ప్రవీణ్‌కుమార్ గుప్త. కీతా కనకారావు, సుంకురశెట్టి పరమేష్, నర్సింహారావు, హరికృష్ణలకు ఆలయ కమిటి వారు ప్రత్యేక ధ న్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, మనోహరాచార్యులు, యరగాని పూర్ణ,



వీరబాబు, గోవిందరెడ్డి, కిరణ్‌గౌడ్, రమేష్, ఉపేందర్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఎంపిగా రఘువీర్‌రెడ్డి ఎన్నికకు నాయకులు కృషి చేయాలి

## - నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుక్కడపు మహేష్‌గౌడ్

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 19 ప్రభాతవార్త*

పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి భారీ మెజార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుక్కడపు మహేష్‌గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం హుజూర్‌నగర్ పట్టణంలోని ఇందిరాభవన్‌లో యూత్ కాంగ్రెస్ కమిటి నాయకుల ముఖ్య సమావేశంలో మహేష్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, ఎంపిగా జయవీర్‌రెడ్డి గెలుపుకు యూత్ కాంగ్రెస్ నాయకులు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్టేట్ యూత్ కాంగ్రెస్ కమిటి ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ నియామకాలు జరిపి మూడు సంవత్సరాలు గడిచినందున హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని పట్టణ, మండల యూత్ కమిటీలలో మార్పులు చేర్పులు ఉంటాయని పాత కమిటీలను రద్దుచేసి నూతన కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో యూత్ కాంగ్రెస్ కమిటీలు ఎంపి ఎన్నికలలో భాగంగా



అన్నిచోట్ల చురుకుగా పనిచేయాలన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వందరోజులల్లోనే ప్రజలకు హామీ ఇచ్చిన మేరకు ఆరు గా ్యరంటీ పథకాలను దశలవారీగా అమలు చేస్తున్న విషయం ప్రజలకు వివరించి ఓట్లు అడగాలని అన్నారు. ఈ కార్య క్రమంలో యూత్ కాం గ్రెస్ నాయకులు పులి బాలకృష్ణ, రెడపంగు రాము, ఆవుల హరికృష్ణ, గణపతి, కస్తాల దిల్, రామర్తి గోపి తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలలో మాదిగలకు మూడు ఎంపి స్థానాలు కేటాయించాలి

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 19 ప్రభాతవార్త*



రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో మాదిగలకు మూడు ఎంపి స్థానాలు కేటాయించాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు పల్లేటి లక్ష్మణ్ మాదిగ అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని టౌన్‌హాల్‌లో ఇంఛార్జ్ పెదపంగు కాటమయ్య అధ్యక్షతన జరిగిన ఎంఆర్‌పీఎస్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని రాజకీయపార్టీలు మాదిగలకు వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో మూడు సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. దేశంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిజెపి పార్టీ ఎస్సీ వర్గీకరణ చేయకుండా కాలయాపన చేసి మాదిగలను మోసం చేయడం జరిగిందన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో బిజెపికి తగిన బుద్ధి చెపుతామన్నారు. రాష్ట్ర అధ్యక్షులు మేడిపాపయ్య నాయకత్వంలో ఎంఆర్‌పిఎస్ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి రావూరి విజయభాస్కర్‌మాదిగ, ఎంఆర్‌పిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేళ్లచెరువు ముక్కంటి మాదిగ, ప్రధాన కార్యదర్శి గుడిపూరి ఉపేందర్ మాదిగ, పట్టణఅధ్యక్షులు రెడపంగు రాముమాదిగ, నాయకులు రాపోలు మహేష్ మాదిగ, కష్టాల సైదులుమాదిగ, బండారు శంకర్ మాదిగ, కందుకూరి రాము మాదిగ, ఎడవెల్లి గోపి మాదిగ పాల్గొన్నారు.

# మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ జిలానీకి సన్మానం

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 19 ప్రభాతవార్త*

కోదాడ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిలానీని హుజూర్‌నగర్ లారీ ఓనర్స్ అసోసియేషన్ మంగళవారం స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా లారీ అసోసియేషన్ అధ్యక్షులు కోతి సంపత్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో కోదాడలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ గా పనిచేసి ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్లి తిరిగి కోదాడకు పదోన్నతిపై మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా జిలానీ బాధ్యతలు చేపట్టడం ఎంతో సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు శంకర్‌రావు, సెక్రటరీ ఇంద్రారెడ్డి, ట్రెజరర్ శ్రీనివాసరాజు, ఉపాధ్యక్షులు రాంశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడ ప్రాంతవాసులకు సుపరిచితుడు. గతంలో కోదాడ రవాణా కార్యాలయంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా సేవలందించిన ఎంవిఐ జిలానీ బాధ్యతలు స్వీకరించడం సంతోషంగా ఉందని వారికి మా లారీ యజమానుల సహాయ సహకారాలు అందిస్తామని వారికి తెలియజేయడం జరిగింది.



# హుజూర్ నగర్ వార్త

## పేదలకు, విద్యార్థులకు ఆర్థిక సహాయం

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 19 ప్రభాతవార్త*



వరల్డ్ ప్రాణిక్ హీలింగ్ అర్హటిక్ యోగా ఫౌండర్, ప్రపంచ ఆద్యాత్మిక గురువు 'మాస్టర్ చోవా కోక్ సూయి' మహా సమాధి అయిన రోజు పురస్కరించుకొని ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ సూర్యాపేట, హుజూర్‌నగర్ సెంటర్ల ద్వారా హుజూర్‌నగర్‌లోని జిప్సీ అనాథ ఆశ్రమానికి 25 కేజీల బియ్యం, నిత్యావసర వస్తువులు, బంజారా కాలనీలో ఉన్న 50మంది పేద ప్రజలకు అన్నదానం, తిలక్‌నగర్‌కు చెందిన సుతారి మేస్త్రీ కొలుకులపల్లి సుధాకర్ కుటుంబానికి 25 కేజీల బియ్యం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ సభ్యులు రామకృష్ణ, రాజేష్, అంజయ్య, వెంకటేశ్వర్లు, కనకారావు, శ్రీనివాస్, ఓపెన్ ఐస్ సొసైటి ప్రధాన కార్యదర్శి సులువ శ్రీను, డిఆర్‌ఎస్ ట్రస్ట్ చైర్మన్ బాబూరావు, జిప్సీ అనాథ బాలల ఆశ్రమ నిర్వాహకులు ధన్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

## మేళ్లచెరువులో పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ కవాతు

*మేళ్లచెరువు మార్చి 19 ప్రభాతవార్త*



పార్లమెంట్ ఎన్నికల కోడ్ మొదలైన సందర్భంగా మండలకేంద్రమైన మేళ్లచెరువులో మంగళవారం పోలీస్ సిఐఎస్‌ఎఫ్ బలగాలతో గ్రామ పురవీధుల్లో ఫ్లాగ్ మార్చ్ కవాతు నిర్వహించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతలను కాపాడేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ రజితారెడ్డి, ఎస్ఐ పరమేష్‌తో పాటు పెద్దసంఖ్యలో పోలీస్‌లు పాల్గొన్నారు.

## మల్లు స్వరాజ్యం ఆశయాలను అమలు చేయాలి

*మేళ్లచెరువు మార్చి 19 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు మల్లు స్వరాజ్యం వర్ధంతి సభలో మండల కార్యద ర్శి వట్టెపు సైదులు మాట్లాడుతూ మల్లు స్వరాజ్యం ఆశయాలను అమలు చేసేందుకు ప్రతి ఒక ్కరు కృషి చేయాలని కోరారు. నిరుపేదల సమస్యల గురించి, వివిధ గ్రామాల్లో ఉన్న సమస్యలగురించి సుదీర్ఘంగా చర్చించారు. మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్య క్రమాలలో వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, జబ్బార్, సైదా, శంకర్, రాంబాబుతోపాటు అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# అమనగల్లులో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు

### -ప్రారంభించిన తాళ్ల వెంకటేశ్వర్లు

వేములపల్లి ప్రభాతవార్త:





వేములపల్లి మండలం అమనగల్లు గ్రామంలోని శ్రీ పార్వతిరామలింగేశ్వర స్వామి జాతరను పురస్కరించుకొని దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ క్రీడాపోటీలను మంగళవారం దేవాలయ కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు అశోక కుమారి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్రికెట్ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. జాతర సందర్భంగా నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలతో యువకుల నడుమ స్నేహ భావం పెంపందుతుందన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసం కలిగించడంతో పాటు దేహదారుఢ్యాన్ని పెంపొందిస్తాయన్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి యాలికంటి లింగారావు జ్ఞాపకార్థం మనువాళ్ళ అనీష్, అఖిల్ రూ.20,116 షీల్డ్, చతుర్థ బహుమతి రామలింగ దయాగ్నస్టిక్స్ సెంటర్ అమనగల్లు రూ.10,116, షీల్డ్ అందజేయడం జరుగుతుందన్నారు. విజేతలకు మార్చి 25న బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మ దాయ శాఖ అధికారులు, ఆలయ ధర్మకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పురప్రముఖులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాచాలీసా పారాయణములు

మేళ్లచెరువు మార్చి 19 ప్రభాతవార్త

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సందర్భంగా హనుమాచాలీసా పారా యణములు, సింధూరంతో అలంకరణ, పం చామృ తఅ భిషేకములు, సహస్రనామ అర్చనలు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్య క్రమాలలో ఆలయ చైర్మన్ శెట్టి రాజ కుమార్, సుదర్శన ం ప్రసాదాచార్యులు, కృష్ణప్రసాద్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సమతుల ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం

మాడ్గులపల్లి ప్రభాతవార్త:




చిన్నారులకు సమతుల ఆహారం అందించడంతో సంపూర్ణ ఆరోగ్యవంతులై ఉంటారని ఐసీడీఎస్ దామరచర్ల ప్రాజెక్టు ఆగా మోత్కూర్ సెక్టార్ సూపర్‌వైజర్ పరిమి రజిని అన్నారు. మాడ్గులపల్లి మండలం బొమ్మ కల్లు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం నిర్వహించిన పోషణ అభియాన్ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పోషణ అభియాన్‌పై అవగాహన కల్పించుకొని రోజువారి ఆహారంలో అన్ని రకాల చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పిండిపదార్థాలు, మాంసకృతులు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకున్నప్పుడే పోషణ స్థితి మెరుగుపడుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఆటపాటల నడుమ నిర్వహించు పూర్వ ప్రాథమిక విద్యకు 3-6 సంవత్సరాల పిల్లలను పంపించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు సమతుల ఆహారం అందించడంతో పాటు ఆటపాటలతో చక్కని విద్యను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వద్దే సరిత, చింతామళ్ళ వెంకటమ్మ, మౌనిక, రత్నమ్మ, ఆయా లక్ష్మమ్మ, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు రామలింగయ్య, ఆశ వర్కర్ బొమ్మకంటి మణెమ్మతో పాటు బాలింత, గర్భిణీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం స్టాక్‌లను పరిశీలించిన ఎక్సైజ్ జిల్లా ఈఎస్

మోత్కూర్ ప్రభాతవార్త:



ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో మండలంలోని వైన్ షాపుల్లో స్టాకు వివరాలను ఎక్సైజ్ ప్రొహిబిషన్ జిల్లా ఈఎస్ సైగం సైదులు, సిఐ కాయతి రవిచంద్ర రెడ్డి, ఎస్సై క్రాంతి, సిబ్బంది కృష్ణ తదితరులు తనిఖీ చేస్తున్నారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే మందుల సామేలు

శాలిగౌరారం ప్రభాతవార్త:



శాలిగౌరారం మండలంలో ఎమ్మెల్యే మందుల సామేలు మంగళవారం పర్యటించారు. రామంజపురం గ్రామానికి చెందిన అబ్బయ్య ఇటీవల మృతి చెందారు. చిత్తలూరు గ్రామానికి చెందిన గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్ది మహేష్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. గ్రామానికి చెందిన ఎర్ర గణేష్ గుండెపోటుతో మృతి చెందారు. వంగమర్తి గ్రామానికి చెందిన గడ్డిపర్తి నాథనియల్ మృతి చెందాడు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు బాధిత కుటుంబ సభ్యులను తమ ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. బాధిత కుటుంబాలను ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సమరం రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాదురి శంకర్ రెడ్డి, ఎంపీటీసీ నోముల జనార్ధన్, బొమ్మగాని రవి, ఎర్ర చైతన్య, బందారు మల్లయ్య, పెరమాడ్ల, మంగదుడ్ల శ్రీనివాస్, బెల్లి వీరభద్రం, కిషోర్, దాసరి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసి సన్మానించిన మోత్కూర్ ఎస్సీ, ఎస్టీ, బీసీ కాంగ్రెస్ నాయకులు

మోత్కూర్ ప్రభాతవార్త:

మంగళవారం రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన మోత్కూర్ వాసి నాగారిగారి ప్రీతంని మోత్కూర్ ఎస్సీ, ఎస్టీ, బీసీ కాంగ్రెస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపి, సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. నాకు, నా నియమాకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు, నేను మోత్కూర్ ప్రాంతవాసిని, ఆనకు అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ అధిష్టానం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నానని, మీ అందరి సంక్షేమం కోసం ముందు ఉండి పనిచేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, డాక్టర్ వెంకటేశ్వర్లు, బీసీ యువజన సంగం జాతీయ అధ్యక్షులు గడ్డం నరసింహ, మండల నాయకులు కూరేళ్ల ఉప్పలయ్య, గనగాని నర్సింహ, బుంగపట్ల యాకయ్య, చిరాబోయిన కొమురయ్య, ఎవరెస్టు యూత్ అధ్యక్షులు బాలెంల మధు, యువజన సంఘం మండల అధ్యక్షులు అవిశెట్టి కిరణ్, మైనార్టీ రాష్ట్ర నాయకులు ఎండీ.ఆయాజ్, జినుకల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

మోత్కూర్ ప్రభాతవార్త:

మంగళవారం మండల పరిధిలోని దాచారం గ్రామంలో కామిల వెంకటయ్య మరణించిన విషయం తెలిసి వారి కుటుంబాన్ని తుంగతుర్తి శాసనసభ్యులు ఎమ్మెల్యే సామెల్ పరామర్శించి, వారి చిత్రపటానికి పూలా మాలా వేసి, రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు.అదేవిధంగా బుజిలాపురం గ్రామంలో నేపూరి మైపాల్ రెడ్డి మరణించగా వారి కుటుంబాన్ని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు పరామర్శించి, వారి చిత్ర పటానికి పూలమాల వేసి, రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు.

## మాజీ తుంగతుర్తి శాసనసభ్యురాలు మల్లు స్వరాజ్యం 2వ వర్ధంతి

మోత్కూర్ ప్రభాతవార్త:



మంగళవారం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు మోత్కూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సుందరయ్య కాలనీలో తుంగతుర్తి నియోజకవర్గం మజ్జీ ఎమ్మెల్యే మల్లు స్వరాజ్యం 2వ వర్ధంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మోత్కూర్ మండల కార్యదర్శి గుండు వెంకట్నర్సు, సీపీఎం అడ్డగూడూరు మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, పిట్టల చంద్రయ్య, గుండు లక్ష్మీ, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన

అడ్డగూడూరు ప్రభాతవార్త:



అడ్డగూడూరు మండలం చౌళ్ళ రామారం గ్రామంలోని పోలి ంగ్ కేంద్రాలను తహసిల్దార్ శేషగిరి రావు పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడు తూ.. త్వరలో జరిగే పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎన్ని కల నాటికి కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఆయ న వెంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఉపేందర్, బిఎల్ఓ రాయిల నిరీక్షణ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు సమతుల ఆహారం అందించాలి

*డిండి, మార్చి 19,(ప్రభాతవార్త*



పిల్లలకు రోజువారి సమతుల ఆహారం అందజేయడం వల్ల పోషణస్థితి మెరుగవుతుందని సిడిపిఓ. అనురాధ అన్నారు. మంగళవారం రోజున ఐసి డిఎస్ ప్రాజెక్టు మండల పరిధిలోని తవక్లాపూర్ గ్రామంలో పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించి పోషణ స్థాయిని మెరుగుపరచడానికి తల్లులకు అవగాహన కల్పించారు. అన్ని రకాల చిరుధాన్యాలు పప్పుధాన్యాలు ఆకు కూరలు పండ్లు కూరగాయలు పిండి పదార్థాలు మాంసం కృతులు ఎక్కువగా తీసుకోవాలని అలా తీసుకున్నప్పుడే పోషణ స్థితి మెరుగుపడుతుందన్నారు. కార్యక్రమంలో ఏసీడీపీఓ ఖతీజాబేగం, సెక్టార్ పరిధి అంగన్వాడి సూప ర్వైజర్ రమణ, అంగన్వాడీ టీచర్లు గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ

*డిండి,మార్చి 19,(ప్రభాతవార్త*

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఉపాధిహామీ పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక మంగళవారం రోజున మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. 2022 ఏప్రిల్ 1వ తేదీ నుంచి 2023 మార్చి 31వ తేదీ వరకు జరిగిన 474పనులకు గాను మొత్తం ఖర్చు 2 కోట్ల 89 లక్షల 22 వేల 689 రూపాయలు ఖర్చు పెట్టామని దానిలో కూలీల ఖర్చు రూ.2 కోట్ల 67లక్షల 78వేల 165లను కూలీలకు చెల్లించామని, మెటీరియల్ ఖర్చు 23 లక్షల 44, వేల 839 రూపాయలు అయిందన్నారు. పంచాయతీరాజ్ పనులకు ఫారెస్ట్‌కు సంబంధించిన పనులకు సంబంధించిన సామాజిక తనిఖీ నివేదిక సమర్పించకపోవడంతో నెక్స్ ఆడిట్ కు సబ్మిట్ చేయాలని అధికారులు సూచించారు. 23 వేల రూపాయలను రికవరీ చేయగా పెనాల్టీ కింద 18 వేల రూపాయలు ఫీల్డ్ అసిస్టెంట్లకు ఈసీ పంచాయతీ కార్యదర్శులకు టెక్నికల్ అసిస్టెంట్లకు పెనాల్టీ కింద విధించారు కార్యక్రమంలో క్లస్టర్ ఏపీడీ రవీందర్, నేషనల్ డిఆర్డిఓ ప్రిసైడింగ్ ఆఫీసర్ నవీన్‌కుమార్, అంబుడ్స్‌మెన్ ఎండి గౌరీ, డిస్ట్రిక్ విజిలెన్స్ సెల్ ఫయాజ్ స్టేట్ రిసోర్స్ పర్సన్ గంగరాజు, ఎంపీడీవో డానియల్, ఏపీవో జయరాజు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు ఈసీలు సీవోలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లు స్వరాజ్యం జీవితం మహిళలకు స్ఫూర్తిదాయకం

*నార్కట్‌పల్లి, మార్చి 19 (ప్రభాతవార్త*



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు , సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం జీవితం మహిళలకు స్ఫూర్తి దాయకమని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ అన్నారు.మంగళవారం మల్లు స్వరాజ్యం వర్ధంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ఆదరణ అనాథ ఆశ్రమం లో వృద్ధులకు పండ్ల పంపిణీ చేశారు.సమస్యలకు వ్యతిరేకంగా నడు ం బిగించి పోరాడే పోరాట పటిమను నేర్పిన వీరనారి స్వరాజ్యమని కొని యాడారు. కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు మేడి సుగుణమ్మ, కడగంచి అండాలు, జిట్ట రమాదేవి, ఆశ్రమం నిర్వాహకులు కవిత, కృష్ణ, స్వామి , సత్యావతి, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు టీవీ అందజేత

**బీబీనగర్, మార్చి 19 ప్రభాతవార్త**



బీబీనగర్ మండలం అన్నంపట్ల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు ఉప్పల్‌కు చెందిన మేకల ప్రభాకర్‌రెడ్డి తల్లిదండ్రులు మేకల సువర్ణ-రఘుమారెడ్డిల జ్ఞాపకార్థం ఆండ్రాయిడ్ టీవీని మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎలుగు లింగయ్య, ఉపాధ్యాయులు దండ హారతి, కేబుల్ ఆపరేటర్ పర్వతం ఆనంద్, విద్యార్థుల తల్లిదండ్రులు నిరుడి అలివేలు, రేణుక తదితరులున్నారు.

# వ్యక్తిగత లాభం కోసమే బిఆర్ఎస్‌లోకి

*కట్టంగూర్,మార్చి 19,(ప్రభాతవార్త*




వ్యక్తిగత లాభం కోసమే బిఎస్‌పి రాష్ట్రశాఖ మాజీ అధ్యక్షులు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ బిఆర్ఎస్ పార్టీలో చేరారని బహుజన సమాజ్‌వాదీ పార్టీ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు కత్తుల కాన్షీరామ్ విమర్శించారు.ఈమేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ బహుజన వర్గాలకు అన్యాయం చేస్తే కాల్చుకొని చస్తానని, పేదల ఆశలను ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ వమ్ము చేశాడని విమర్శించారు. తనతప్పును కప్పిపుచ్చుకోవడానికే బీఎస్పీ అధినేత్రిపై బిజెపి నాయకుల ఒత్తిడి అంటూ తప్పుడు ప్రకటన చేస్తున్నారన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేయడం అంటే ప్రజల హక్కులని కాల రాయడమని, ప్రజల హక్కులను కాల రాస్తానన్న కెసిఆర్‌తో ఆర్ఎస్‌పి జట్టు కట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. కెసిఆర్‌తో పొత్తును అన్ని నియోజకవర్గ,జిల్లా,రాష్ట్ర నాయకత్వాలు తీవ్రంగా వ్యతిరేకించాయన్నారు. గతంలో ప్రవీణ్‌కుమార్ కెసిఆర్ ఆయన పార్టీ బిజెపి కన్నుసన్నుల్లో నడుస్తుందని చెప్పేవాడని ఇప్పుడు ఆయన కూడా బిజెపి కనుసన్నుల్లో నడుస్తున్నాడని కాన్షీరామ్ విమర్శించారు. పేదలను అధికారంలోకి తేవడానికి మా రక్త మాంసాలు మరిగించైనా సరే బిఎస్పి పార్టీని నిలబెడతా మన్నారు. ఎంతోమంది ఉద్యో గులు ఉద్యోగాలకు రాజీనామా చేసి ఉద్యమంలో చేరారని అంతే కాకుండా ఎంతో మంది లక్షలాది రూపాయలు అప్పులు చేసి వారికి ఇచ్చారని ఇప్పుడు అన్ని మర్చిపోయి తెలంగాణ సమా జాన్ని మొత్తాన్ని మోసం చేసి, మాజీ సిఎం కెసిఆర్ చెంతకు చేరారని విమర్శించారు.ఇలాంటి వారిపట్ల తెలంగాణ సమాజం అప్రమంగా ఉండాలని, వచ్చే ఎన్నికల్లో బిఎస్పి బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కత్తుల కాన్షీరామ్ విజ్ఞప్తి చేశారు.

## కామ్రేడ్ మల్లు స్వరాజ్యానికి ఘననివాళి

*మునగాల (ప్రభాతవార్త:*



మునగాల మండలం జగన్నాథపురం గ్రామంలో తెలంగాణ వీర వనిత రైతాంగ సాయుధ పోరాట యోధురాలు, తెలంగాణ ముద్దుబిడ్డ కామ్రేడ్ మల్లు స్వరాజ్యం రెండో వర్ధంతి సందర్భంగా మహిళా సంఘం ఆధ్వర్యంలో స్వరాజ్యంకి పూలమాల వేసి జోహర్లు అర్పించారు. ఈ కార్యక్రమానికి మహిళా సంఘ అధ్యక్షురాలు ఎస్కె కాజాబీ, ఎంపటి మైసమ్మ, వెంపటి నిర్మల, దొడ్డి సుభద్ర, బొల్లం శ్రీదేవి, కాగితాల మణెమ్మ, వీరమ్మ, సుల్తానా బేగం, బొల్లం సైదమ్మ, రమణ పద్మ, మదర్ బి పాల్గొని మహిళా సంఘం, సీపీఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## మల్లు స్వరాజ్యం ద్వితీయ వర్ధంతి

*మునగాల (ప్రభాతవార్త:*



తెలంగాణ సాయుధ రైతంగా పోరాటంలో భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల వెట్టి చాకిరి విముక్తి కోసం దున్నేవానికి భూమి కావాలని సాగిన మహోత్తర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొన్న ధైర్యశాలి వీరనారి మని కామ్రేడ్ మల్లు స్వరాజ్యం అని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదల మెట్ల వెంకటేశ్వర్‌రావు, పార్టీ మండల కార్యదర్శి చంద్రయ్య అన్నారు. మంగళవారం మునగాల మండల కేంద్రంలో సుంద రయ్య భవనంలో జూలకంటి విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం ద్వితీయ వర్ధంతి సభలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి, పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, జూలకంటి విజయలక్ష్మి, షేక్ సైదా, దేశిరెడ్డి స్టాలిన్ రెడ్డి, వెంకట్రాది, కృష్ణారెడ్డి, రామకృష్ణారెడ్డి, నాగరాజు, వినోద్, ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

*బీబీనగర్, మార్చి 19 (ప్రభాతవార్త*

బీబీనగర్ మండలంలోని గ్రామాల్లోని పశువులకు గాలికుంటు నివారణ టీకాలను నేటి నుంచి వేయనున్నట్లు మండల పశువైద్య అధికారి ఉషా తెలిపారు. రైతులు అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామాల వారిగా ముందుగా సమాచారాన్ని అందించి గ్రామాల్లో పశువులకు టీకాలు వేయడం జరుగుతుందన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఎంపిపి ఆర్థిక సహాయం అందజేత

*సంస్థాన్‌నారాయణపురం, మార్చి 19 (ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలోని కేసారం కాలనీకి చెందిన చింతకింది పుల్లమ్మ సోమవారం మృతి చెందింది. మంగళవారం నిర్వహించిన అంత్యక్రియల్లో ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి పాల్గొని నివాళ్లు అర్పించారు. తనవంతు సహాయంగా రూ.5 వేల నగదును అందజేశారు. అదే విధంగా కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి సైతం తనవంతు సహాయంగా రూ.5 వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏపూరి సతీష్, గ్రామశాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి, మాజీ సర్పంచు కొన్‌రెడ్డి నర్సింహా, ఉప్పరగోని యాదయ్య, ఉప్పల వెంకటేశం, బొమ్మరగోని రవి, అంతటి స్వామి, బద్దుల యాదగిరి, రేవనపల్లి గోపాల్, నీళ్ల లింగస్వామి తదితరులున్నారు.

## రాచకొండ భూ సమస్యలను పరిష్కరించాలి : టిడిపి నేత జక్కలి

*సంస్థాన్‌నారాయణపురం, మార్చి 19 (ప్రభాతవార్త*



రాచకొండ భూ సమస్యలను సత్వరం పరిష్కరించాలని కోరుతూ టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి అయిలయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం బాధిత రైతులతో కలిసి తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 70 సం.రాల నుంచి రాచకొండ భూములను సాగు చేసుకుంటున్న రైతులకు గత ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వాలు పట్టాదారు పాసు పుస్తకాలను జారీ చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ధరణి పేరుతో వచ్చిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలు జారీ కాలేదన్నారు. ఈ విషయంపై ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఏర్పుల సుదర్శన్, రైతులు నరసింహా, నల్లబోతు యాదయ్య, శ్రీను, బాషా తదితరులున్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**చౌటుప్పల్, మార్చి 19 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మండలం కొయ్యల గూడెంలో ఇటీవల మృతి చెందిన జెల్లా బావనారుషి కుటుంబానికి రాజీవ్ ట్రస్టు చైర్మన్ డా॥రావుల మాధవరెడ్డి సమకూర్చిన రూ.50 వేల ఆర్థిక సహాయంను ట్రస్టు కార్యదర్శి ఎం.ఎ.ఖయ్యూం మంగళవారం మృతుని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి జెల్లా ఈశ్వరమ్మ వెంకటేశం, నాయకులు ఎర్రగుంట వెంకటేశం, మాజీ సర్పంచు గుర్రం మోహన్‌రెడ్డి, రామాలయం అధ్యక్షులు కొలను మధుసూదన్, రెడ్డి సంఘం అధ్యక్షులు సుర్కంటి మోహన్‌రెడ్డి, శివాలయం అధ్యక్షులు పాలాది భిక్షపతి, పొట్టబత్తిని వాసుదేవ్, ఎర్రగుంట సర్వయ్య, ఉబ్బు శంకరయ్య, గడ్డం ఆశోక్, నారని భాస్కర్, ఎర్రగుంట బాబు, పొట్టబత్తిని పురుషోత్తం, ఎర్రగుంట కిరణ్, స్వామి, భీమనపల్లి నర్సింహా తదితరులున్నారు.

## శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేపట్టవద్దు

### కలెక్టర్ ఎస్.వెంకట్రావు



**ప్రభాతవార్త, సూర్యాపేట :** లోక్‌సభ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున వివిధ శాఖల ఆధ్వర్యంలో పెండింగ్‌లో ఉన్న పనులను ప్రారంభించవద్దని పనుల వివరాలను వెంటనే అందజేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఎస్.వెంకట్రావు జిల్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, ఇంజనీర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేపట్టవద్దనిఅన్నారు. టెండర్ ప్రక్రియలో ఉన్న పనులవివరాలు, సత్వరమే అందజేయాలని అన్నారు. కోడ్ ఆఫ్ కండక్ట్‌ను ఎవ్వరూ ఉల్లంఘించిన అందుకు చర్యలు తప్పవన్నారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితులు ఉన్నందున నీటి ఎద్దడి ఏర్పడకుండా చూడాలనిసూచించారు. నీటి పారుదల, రోడ్లు భవనాల శాఖ,పంచాయతీరాజ్ మిషన్ భగీరథ వైద్యఆరోగ్యశాఖ, మున్సిపాలిటీలు, వ్యవసాయ, బీసీ వెల్ఫేర్,ఎస్సీ వెల్ఫేర్, తదితర శాఖల పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈఈ వెంకటేశ్వరరావు, రమేష్, భాస్కర్‌రావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి మహిళ ఓటును సద్వినియోగం చేసుకోవాలి

### ఎన్నికల అధికారి హరిచందన




**నల్లగొండ, ప్రభాతవార్త ప్రతినిధి:** ఓటు హక్కు కలిగిన ప్రతి మహిళ మత ఓటును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన అన్నారు. మంగళవారం ఆమె టిటిడిసిలోని జిల్లా సమాఖ్య భవనంలో పార్లమెంట్ ఎన్నికల స్వీప్ కార్యక్రమాలలో భాగంగా క్రమబద్ధమైన ఓటరు విద్య పై మహిళా సంఘాలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మే నెలలో దేశవ్యాప్తంగా జరగనున్న పార్లమెంటు ఎన్నికలు దృష్ట్యా ఓటు హక్కు కలిగిన ప్రతి మహిళ ఎలాంటి ప్రలోభాలను గురికాకుండా సరైనా నాయకున్ని ఎన్నుకోనే విధంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని చెప్పారు. సరైన నాయకుడిని ఎన్నుకుంటే మన భవిష్యత్తుతో పాటు, పిల్లల భవిష్యత్తు బాగుంటుందన్నారు. సమాజానికి ఉపయోగపడే పాలసీలను తీసుకురాగలిగే వారు సమాజానికి కావాలని, అలాంటి వారికే ఆలోచించి ఓటు వేయాలని తెలిపారు. మహిళల్లో ఓటరు అవగాహనపై చైతన్యం తీసుకువచ్చేందుకు స్వీప్ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతున్నదని పేర్కొన్నారు. గ్రామాలలో ఎవరైనా ఓటర్లను ప్రలోభ పెట్టినట్లు తెలిస్తే తక్షణమే సి-విజిల్ లేదా 1950 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. ఎన్నికలలో ప్రతి ఓటు ముఖ్యమైనదని, అందువల్ల ప్రతి ఒక్కరూ వారి ఓటు హక్కును జాగ్రత్తగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. డిఆర్డివో నాగిరెడ్డి, జెడ్పి సిఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నాగమణి తదితరులు మాట్లాడారు.



## ప్రతి అణువు అణువులో దేవుడు ఉంటాడు : త్రిదండి చినజీయర్ స్వామి





**నల్లగొండ అర్బన్, మార్చి 19, ప్రభాతవార్త:** అణువణువులో దేవుడు ఉంటాడని శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామి పేర్కొన్నారు. సోమవారం రాత్రి నల్లగొండ మండలంలోని రాములబండ గ్రామపంచాయతీ పరిధిలో శ్రీ సాతారామచంద్రస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు పాల్గొని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ కమిటీ ఏర్పాటు చేసిన నూతన రాధాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చినజీయర్ స్వామి భక్తులను నిర్దేశించి మాట్లాడుతూ దేవుడు మనలోని చెడు భావాలను కడిగి మంచి భావాలను పంచుతాడని అన్నారు. నల్లగొండ జిల్లా ప్రజల భక్తి ఆపాల గోపాలమని, జిల్లాలో చాలా గ్రామాలు తిరిగానని ఎక్కడ లేనంత విధంగా భక్తి భావజాలం రాములబండ గ్రామంలో ఉందన్నారు. రాములబండ గ్రామంలో శ్రీ సీతారామల దేవాలయం అత్యంత ప్రాచీన దేవాలయం అని సుమారు రెండు, మూడు వందల సంవత్సరాల క్రితమే ఈ దేవాలయం నిర్మించినట్లు తెలుస్తుందన్నారు. ఇంత ప్రాచీన దేవాలయంలో ప్రత్యేక పూజలు చేయడం తనకు ఎంతో ఆనందాన్ని కలగజేసిందన్నారు. దోమలపల్లి వంశస్థులు ఈ పురాతన దేవాలయాన్ని నాలుగు తరాల వంశస్థులు స్వామివారి సేవలో రాములబండ గ్రామం చిన్న గ్రామమైన సేవా భక్తిలో ప్రథమ స్థానంలో ఉందన్నారు. వార్షిక బ్రహ్మోత్సవాలను దేవుడు పుట్టుక సందర్భంగా నిర్వహిస్తారని తెలిపారు. మొట్టమొదటిసారిగా బ్రహ్మోత్సవాలను శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నిర్వహించారని తెలిపారు. మనందరిలో దేవుడున్నాడని చెప్పడానికి విగ్రహాలను ఏర్పాటు చేసుకుంటామని అన్నారు. దేవుని చూడాలంటే కేవలం విగ్రహాల ద్వారానే సాధ్యమని తెలిపారు. ఈ నెల 22వ తేదీ ఉదయం 6 గంటలకు రథోత్సవం వైభంగా నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ రథోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రోడ్డు భవనాలు సినీ ఫోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి హాజరై దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని తెలిపారు. దేవస్థానానికి పూర్వ వైభవం తేవడానికి దృఢ సంకల్పంతో నూతన రథమును చేయించినట్లు తెలిపారు. 22వ తేదీన నిర్వహించనున్న రథోత్సవ కార్యక్రమంలో రథము లాగుటకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనిన విజయవంతం చేయలన్నారు. రాత్రి 11 గంటలకు శ్రీసీతా రామచంద్రస్వామి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణోత్సవాన్ని తిలకించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా దేవస్థాన కమిటీ సకల సౌకర్యాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో దోమలపల్లి ప్రభాకర్ రావు, దోమలపల్లి అమరేందర్ రావుల కుటుంబ సభ్యులు, దేవాలయ ధర్మకర్తల మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## సీజ్ చేసిన వస్తువులను పోర్టల్‌లో నమోదు చేయాలి

### -జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండాగే



**గుండాల/భువనగిరి ప్రభాతవార్త:** ఎన్నికల నిబంధనల ప్రకారం సీజ్ చేసిన వాటిని ఎలక్షన్ సీజర్ మేనేజిమెంట్ సిస్టమ్ పోర్టల్‌లో నమోదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే నోడల్ అధికారులకు సూచించారు. మంగళవారం కాన్ఫరెన్స్ హాలులో ఎలక్షన్ సీజర్ మేనేజిమెంట్ సిస్టమ్ యాప్, వెబ్ పోర్టల్ వినియోగంపై పిపిటి ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ.. ఎన్నికల పారదర్శకత నిర్వహణలో భాగంగా ఎన్నికల నిబంధనల మేరకు ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు, స్టాటిస్టికల్ సర్వైలెన్స్ టీముల నిఘా, పర్యవేక్షణలో పట్టుకున్న డబ్బు, మద్యం, బంగారం, డ్రగ్స్ విలువైన వస్తువుల వివరాలను పోర్టల్‌లో సకాలంలో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేష్ చంద్ర, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, భువనగిరి ఆర్డిఓ అమరేందర్, జిల్లా పరిషత్ సిఈఓ శోభారాణి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా లీడ్ మేనేజర్ రామకృష్ణ, జిల్లా పరిశ్రమల అధికారి రాజేశ్వర్ రెడ్డి, డిప్యూటీ సీఈఓ విష్ణువర్ధన్ రెడ్డి, సెంట్రల్ జిఎస్‌టి అధికారి అభిలాష బిస్త్, ఇన్ కం టాక్స్ అధికారి శ్రీనివాసరావు, స్టేట్ సేల్ టాక్స్ అధికారి పద్మ, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరా చారి, ఈ.డిస్ట్రిక్ మేనేజర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరీశుడికి వంటపాత్రలు బహూకరణ



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహాస్వామి వారికి మంగళవారం శ్రీ స్వామివారి ఆలయం నందు కరీంనగర్‌కి చెందిన కసిరెడ్డి వెంకట్రెడ్డి దంపతులు సుమారు రూ.2లక్షలు విలువ గల వంట పాత్రలను స్వామివారి వంట శాల నందు అందజేశారు.

## వాడపల్లి చెక్ పోస్ట్ వద్ద రూ.9.50లక్షల నగదు పట్టివేత

### ఎస్ఐ ఇరుగు రవికుమార్



**మిర్యాలగూడ, మార్చి 19 ప్రభాతవార్త :** ఎన్నికల కోడ్ అమల్లో భాగంగా వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా వాడపల్లి సరిహద్దు చెక్‌పోస్ట్ వద్ద కారులో తరలిస్తున్న 9.50లక్షల నగదు స్వాధీనం చేసుకున్నట్లు వాడపల్లి ఎస్ఐ ఇరుగు రవికుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం సాయంత్రం చెక్‌పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా నెల్లూరు పట్టణానికి చెందిన పెనక గోపినాథ్‌రెడ్డి హైదరాబాద్ నుండి నెల్లూరుకు వెళ్తూకారులో రూ.9.5లక్షల నగదు తీసుక వెళుతున్నాడని, నగదుకు సంబంధించిన సరైన పత్రాలు లేకపోవడంతో నగదును స్వాధీనం చేసుకొని మిర్యాలగూడ రిటర్నింగ్ అధికారికి అప్పగించినట్లు తెలిపారు.